- aruhi group
www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

గురువారం
10-09-2026

సంపుటి : 01 సంచిక : 170 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 170 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

ఫామ్‌హౌస్ కేంద్రంగా కేసీఆర్

కుట్రలు

స్పీకర్‌కు అండగా ఉంటాం

- దళితులను అవమానిస్తే సహించేది లేదు
- ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశం
- బీఆర్ఎస్‌కు సామాజిక బహిష్కరణ తప్పదు
- దళితుల అవమానంపై రేవంత్ ఆగ్రహం
- విజయ్‌కుమార్‌తో సమగ్ర దర్యాప్తు
- అసెంబ్లీని అడ్డుకునేందుకు కుట్రలు చేశారని ఆరోపణ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కేసీఆర్ ఉసిగొల్పారని విమర్శ
- స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని వ్యాఖ్య
- కుట్రలకు పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని సీఎం హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (మహాప్రభ)

ప్రతిపక్ష నాయకుడు ఫామ్ హౌస్ కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ శాసనసభ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై, మాజీ సీఎం కేసీఆర్‌పై విరుచుకుపడ్డారు. దేశంలో అణచివేత, దోపిడీ పెరిగిన ప్రతిసారీ కాంగ్రెస్ పార్టీ ప్రజల స్వేచ్ఛ, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిలబడిందని గుర్తుచేశారు. శాసనసభ సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూ, చివరికి దళిత సమాజ సామాజికంగా బహిష్కరించాలని సీఎం పిలుపునిచ్చారు. సభలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అప్పులపై నిజాలు బయటకు వస్తాయనే భయంతోనే కేసీఆర్ తన ఎమ్మెల్యేలను ఉసిగొల్పారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. స్పీకర్‌పై మాటల దాడికి పాల్పడటం పార్లమెంట్, ముంబయి, పుల్వామా దాడులతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రజాసమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్

-మిగతా 3 లో





03

టిబెట్‌లో మళ్లీ భూకంపం

- నేపాల్‌లో పలు ప్రాంతాల్లో ప్రకంపనలు
- 5.3 తీవ్రతతో భూకంపం
- 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు
- నష్టం వివరాలు ఇంకా వెల్లడి కాలేదు
- భారత భూకంప పరిశోధన కేంద్రం ప్రకారం తీవ్రత 5.0
- గత గురువారం కూడా టిబెట్‌లో భూకంపం
- అప్పట్లో 5.1గా నమోదైన భూకంప తీవ్రత
- 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- వరుస భూకంపాలతో టిబెట్, నేపాల్‌లో ఆందోళన



బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు

- ఇక ఫుల్ ఫోకస్ తెలంగాణపైనే..
- తెలంగాణలో అధికారంలోకి వస్తాం
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (మహాప్రభ)

తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఈ విజయాన్ని ఏ శక్తీ ఆపలేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే బీజేపీ అధిష్ఠానం దృష్టి పూర్తిగా తెలంగాణపైనే ఉంటుందని, రాష్ట్రాన్ని దక్కించుకోవడమే తదుపరి లక్ష్యమని వెల్లడించారు. భద్రాచలంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తలు, నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

-మిగతా 3 లో

తెలుగు రాష్ట్రాలకు రైల్వే లైన్లు

- రూ. 10,021 కోట్లతో భారీ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం!
- సికింద్రాబాద్ - కాజీపేట, అరక్కోణం - రేణిగుంట మార్గాలలో మల్టీట్రాకింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్
- దేశవ్యాప్తంగా 17 జిల్లాల్లో 540 కి.మీ మేర పెరగనున్న రైల్వే నెట్‌వర్క్
- 2029-30 నాటికి ప్రాజెక్టుల పూర్తికి లక్ష్యం

03





ప్రశ్నలకు బదులివ్వలేకనే

సస్పెన్షన్

- మైకులు ఆపినా ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పోరాటం ఆగదు
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో హిట్లర్ నియంతృత్వ పోకడలు
- నిర్బంధం పెరిగితే తిరుగుబాటే
- కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారానికి తెలంగాణ ప్రజలే బుద్ధి చెప్తారు
- బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (మహాప్రభ)

శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులపై వేటు వేయడం అంటే ప్రతిపక్షాన్ని సస్పెండ్ చేయడం కాదని, తెలంగాణ ప్రజలగొంతు నొక్కడమేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టీ హరీశ్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు అంటే ప్రతిపక్షాన్ని వేధించడం, టార్గెట్ చేయడం కాదని, ప్రజల సమస్యలపై లోతుగా చర్చించి పరిష్కారం చూపడం అని బుధవారం

-మిగతా 3 లో

తెలంగాణలో కర్ణాటక రూల్స్!

సోషల్ మీడియాతో యుద్ధానికి సర్కారు సన్నద్ధం

- అసత్యాల కట్టడికి కొత్తగా ఫేక్‌న్యూస్ యాక్ట్
- కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులకు సన్నాహాలు
- తప్పుడు ప్రచారం చేస్తే ఏడేండ్ల జైలు
- రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షల జరిమానా

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (మహాప్రభ)

తెలంగాణ ప్రభుత్వం సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాల కట్టడికి కర్ణాటక తరహాలో మిస్ ఇన్ఫర్మేషన్ అండ్ ఫేక్ న్యూస్ యాక్ట్‌ను తెలంగాణలో అమలుకు చర్యలు వేగవంతం చేయనున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఫేక్ ప్రచారానికి అడ్డుకట్ట వేసేందుకు కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న మిస్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ అమలుకు అధికార యంత్రాంగం సమాయత్తమవుతోంది. ఇదివరకే ఈ బిల్లును రాష్ట్ర కేబినెట్ ముందు ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఇకపై సోషల్ మీడియా వేదికగా నకిలీ

-మిగతా 3 లో





తీవ్రమైన 'జల' యుద్ధం

- ఐదు ఇరాన్ చమురు ట్యాంకర్లపై అమెరికా దాడులు
- ప్రతీకారంగా జోర్డాన్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు
- అమెరికా నౌకపై బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిన టెహ్రాన్
- అమెరికా దాడిలో ఓ చమురు నౌక నీటిలో మునక
- జోర్డాన్‌పై 20 బాలిస్టిక్ క్షిపణులతో ఇరాన్ దాడి
- 18 క్షిపణులను కూల్చివేశామని జోర్డాన్ వెల్లడి
- బహెరెన్, కువైట్ సమీపంలోని ట్యాంకర్లకు ఇరాన్ హెచ్చరిక
- ఘర్షణలతో బ్యారెల్ చమురు ధర 100 డాలర్లు దాటింది
- ఇరాన్ దాడులకు ప్రతిసారీ ప్రతీకారం తప్పదన్న అమెరికా
- మధ్యప్రాచ్యంలో ముదిరిన అమెరికా--ఇరాన్ ఉద్రిక్తతలు

03

డిఫెన్స్‌పై భారత్ ఫోకస్!

- పుతిన్‌తో మోదీ భేటీలో రక్షణ సహకారమే కీలక ఎజెండా
- రేపు భారత్‌కు రానున్న రష్యా అధ్యక్షుడు పుతిన్
- బ్రిక్స్ సమావేశానికి ముందే మోదీతో కీలక భేటీ
- ఎస్-400 వ్యవస్థల అదనపు కొనుగోలుపై చర్చ
- సు-57 ఐదో తరం యుద్ధ విమానాలపై ఇరుదేశాధినేతల చర్చ
- బ్రహ్మోస్ క్షిపణుల ఆధునీకరణపైనా చర్చించే అవకాశం
- సైనిక, సాంకేతిక సహకారంపై ప్రధానంగా దృష్టి
- సు-57 సాంకేతికతను భారత్‌కు అందించేందుకు రష్యా సిద్ధం
- రక్షణ చర్చలకు పుతిన్ రాకతో అంతర్జాతీయంగా పెరిగిన ఆసక్తి
- బ్రిక్స్ కంటే మోదీ-పుతిన్ భేటీపైనే అంతర్జాతీయ ఫోకస్

03



నేడు భారత్, బంగ్లాదేశ్ సెమీస్

- ఫైనల్ బెర్త్‌పై కన్నేసిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన
- తొలి సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనున్న భారత్
- గ్రూప్ దశలో ఏకపక్ష విజయాలతో జోరుమీదున్న టీమ్‌ఇండియా
- గత సీజన్‌లో బంగ్లాదేశ్ చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం లక్ష్యం
- స్మృతీ మంధాన, షెఫాలీ వర్మ, ప్రతికా రావల్ మంచి ఫామ్‌లో
- స్పిన్నర్లు శ్రీ చరణి, దీప్తి శర్మలపై భారీ ఆశలు
- మిడిల్ ఆర్డర్‌లో హర్మన్‌ప్రీత్, రిచా ఘోష్, భార్టి ఫుల్‌మాలీ కీలకం
- భారత బ్యాటింగ్‌ను కట్టడి చేయడమే బంగ్లాదేశ్ లక్ష్యం
- మారుఫా అక్తర్, ఫహిమా ఖాటున్, నహిదాల బౌలింగ్‌పై బంగ్లా ఆశలు
- దుబాయ్ పిచ్‌పై బౌలర్ల ప్రణాళికలే కీలకం
- ఫైనల్ బెర్త్ కోసం ఇరు జట్ల మధ్య హోరాహోరీ పోరు

03



అమెరికా సబ్‌మెరైన్‌ను స్వాధీనం చేసుకున్న ఇరాన్.



టెహ్రాన్: సెప్టెంబర్ 9 (మహాప్రభ)
అమెరికా మిలిటరీకి చెందిన అత్యాధునిక, స్మార్ట్, మానవరహిత జలాంతర్గామి ని స్వాధీనం చేసుకున్నట్లు ఇరాన్ నేవీ ప్రకటించింది.హర్మూజ్ జలసంధి ఎంట్రెన్స్‌లో ఆ సబ్‌మెరైన్‌ను పట్టుకున్నట్లు చెప్పింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌కు చెందిన అధికారిక వార్తా సంస్థ సెఫా న్యూస్ ఈ అంశంపై ప్రకటన జారీ చేసింది. మానవరహిత అండర్‌వాటర్ వెహికల్ డ్రైవ్ ఎల్‌డీని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పింది. చాలా సంక్లిష్టమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఆ సబ్‌మెరైన్‌ను చేజిక్కించుకున్నట్లు ఐఆర్జీసీ వెల్లడించింది. సబ్‌మెర్సిబుల్ వెహికల్‌లో ప్రపంచంలోనే అత్యాధునిక సబ్‌సర్ఫేస్ వెహికల్ టెక్నాలజీ ఉన్నట్లు ఇరాన్ పేర్కొన్నది.ఆ జలాంతర్గామికి చెందిన వీడియోను కూడా ఇరాన్ రిలీజ్ చేసింది. హర్మూజ్ జలసంధి సమీపంలో ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను కూడా తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ కూల్చివేసినట్లు ఐఆర్జీసీ ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నది. అయితే అమెరికా మిలిటరీ తాజాగా ఓ ప్రకటన చేసింది. తమకు చెందిన అండర్‌వాటర్ డ్రోన్ ఒకటి విఫలమైనట్లు పేర్కొన్నది. సముద్ర జలాల్లో సర్వే చేస్తున్న సమయంలో ఆ సబ్‌మెరైన్ మాల్‌ఫంక్షన్ అయినట్లు తెలిపింది. ఆ డివైస్‌లో డిఫెక్ట్ ఉందని, అది అత్యాధునిక సున్నిత సమాచారాన్ని సేకరించలేకపోతున్నదని, సోనార్ లేదా రేడార్ డేటా ఆ డివైస్‌కు చిక్కడం లేదని అమెరికా మిలిటరీ పేర్కొన్నది. హర్మూజ్ జలసంధిలో సీమైన్లను ఇరాన్ అమర్చిన నేపథ్యంలో .. వివాదాస్పద జల ప్రాంతాల్లో అమెరికా తన అండర్‌వాటర్ వెహికల్స్‌తో మానిటరింగ్ చేస్తున్నది. డ్రైవ్-ఎల్‌డీ సబ్‌మెరైన్ బేస్‌కు చేరుకోకుండానే కనీసం 10 రోజుల పాటు సెర్చ్ ఆపరేషన్ చేపట్టగలదు. సుమారు 6వేల మీటర్ల లోతుకు అది డ్రైవ్ చేయగలదు. డ్రైవ్-ఎల్‌డీ ఖరీదు సుమారు 2.5 మిలియన్ల డాలర్లు ఉంటుంది.

5 రాష్ట్రాల్లో ఎన్నికల వేళ... బీజేపీకి రూ.1,473 కోట్లు!



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (మహాప్రభ)
గత ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ తన కేంద్ర ప్రధాన కార్యాలయంలోనే దాదాపు రూ.1,473 కోట్ల నిధులను పొందింది. ఇది కాంగ్రెస్ పార్టీ తన కేంద్ర, రాష్ట్ర విభాగాల వ్యాప్తంగా పొందిన రూ.207 కోట్ల కన్నా ఏడు రెట్లకు పైగా అధికమని ఎన్నికల కమిషన్ వద్ద దాఖలు చేసిన వ్యయ నివేదికలు వెల్లడించాయి. అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాలకు సంబంధించిన సమగ్ర వ్యయ నివేదికను ఇదివరకే సమర్పించిన కాంగ్రెస్ పార్టీ మార్చి 15 నుంచి మే 6 వరకు సాగిన ఎన్నికల కాలంలో రూ. 207.17 కోట్ల నికర ఆదాయాన్ని, రూ.248.56 కోట్ల వ్యయాన్ని నమోదు చేసింది.దీనికి భిన్నంగా ఎన్నికల సంఘం బహిర్గతం చేసిన వ్యయ వివరాల ప్రకారం అదే కాలంలో బీజేపీకి కేవలం దాని కేంద్ర కార్యాలయంలోనే రూ.1,472.8 కోట్ల ఆదాయం సమకూరింది. కేరళ, పశ్చిమ బెంగాల్ ఎన్నికలకు సంబంధించిన పార్టీ వ్యయ నివేదికలు ఇంకా బహిర్గతం కాలేదు. అంటే పార్టీ సమగ్ర ఆదాయం(స్వీకరించిన నిధులు) ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఎన్నికల ప్రక్రియ ముగిసే సమయానికి బీజేపీ తన కేంద్ర కార్యాలయంలో ప్రారంభంలో ఉన్న దాని కంటే గణనీయంగా ఎక్కువ నిధులను కలిగి ఉంది. మార్చి 15 నాటికి రూ.6,722.6 కోట్లుగా ఉన్న ఆ పార్టీ నిధుల నిల్వ మే 6 నాటికి రూ.7,627.2 కోట్లకు పెరిగింది. అంటే ఎన్నికల కాలంలో ఈ నిల్వ రూ.904.6 కోట్లు పెరిగింది. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరిలో బీజేపీ సుమారు రూ.1,597.7 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో సుమారు రూ.130.4 కోట్లు పార్టీ సాధారణ ప్రచారం కోసం, మిగిలిన మొత్తం అభ్యర్థులు, సంబంధిత ఖర్చుల కోసం వినియోగించింది.

భారతరత్న సీఎన్ఆర్ రావుకు 'సర్' నోటీస్

పేరులో తప్పును సవరించుకోవాలంటూ ఆదేశం



బెంగళూరు, సెప్టెంబర్ 9 (మహాప్రభ)
ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న అవార్డు గ్రహీత సీఎన్ఆర్ రావుకు కర్ణాటకలో 'సర్' అధికారులు నోటీసులు జారీ చేశారు. ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియలో ఆయన పేరులో తేడా ఉందని నోటీసులో పేర్కొన్నారు. దీనిని సవరించుకోవడానికి బెంగళూరు మల్లేశ్వరానికి రావాలంటూ 92 ఏండ్ల శాస్త్రవేత్తను ఆదేశించారు. 2002 ఓటరు జాబితాలో ఆయన పేరు ప్రొఫెసర్ సీఎన్ఆర్ రావు అని ఉండగా కొత్త రికార్డులలో కూడా ఆయన పేరు ప్రొఫెసర్ సీఎన్ఆర్ రావు అని ఉన్నప్పటికీ ప్రొఫెసర్ స్పెల్లింగ్‌లో ఒక ఎఫ్ అక్షరం అదనంగా ఉందని పేర్కొంది. దీనిపై రావు కార్యాలయం వివరణ ఇస్తూ సర్‌కు సంబంధించి తమకు ఎలాంటి నోటీసు అందలేదని తెలిపింది. ఆన్‌లైన్‌లో నోటీస్ జారీ అయిన సంగతి తమకు తెలియదని పేర్కొంది. కాగా, సర్ ప్రక్రియ పేరుతో రాహుల్ ద్రావిడ్, ప్రకాశ్ రాజ్, రామ్ జెఠ్మలానీ, రాఘవ్ చద్దా లాంటి ప్రముఖుల పేర్లను ఓటరు జాబితాలోంచి తొలగించడం ఇప్పటికే వివాదాస్పదమైంది.

నేను పరారీలో లేను.. అందుకే భారత్‌కు రాలేకపోతున్నా..!

న్యూఢిలీ సెప్టెంబర్ 9 (మహాప్రభ)
తనను పరారీలో ఉన్న వ్యక్తిగా పిలువడంపై ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యా మండిపడ్డారు. తాను కావాలనే బ్రిటన్‌లో ఉండిపోలేదని స్పష్టంచేశారు. బ్రిటన్ నుంచి బయటకు వెళ్లేందుకు ప్రస్తుతం తనకు చట్టపరమైన అనుమతి లేదని అన్నారు. 1992 నుంచి బ్రిటన్‌లో శాశ్వత నివాస హక్కుతో ఉంటున్నానని మాల్యా చెప్పారు. భారత్‌కు రావాలన్నా ప్రస్తుత పరిస్థితుల్లో తాను దేశం విడిచి వెళ్లలేనని 'ఎక్స్'లో పేర్కొన్నారు. తన విషయంలో భారత ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.కాగా కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల వ్యవహారంలో మాల్యా చాలాకాలంగా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్నారు. కింగ్‌ఫిషర్ భారీ నష్టాల్లో కూరుకుపోయి బ్యాంకుల రుణాలు చెల్లించలేకపోయిన సమయంలో 2016 మార్చిలో ఆయన భారత్ నుంచి బ్రిటన్‌కు వెళ్లారు. బ్యాంకుల కన్సార్టియంకు దాదాపు రూ.9,000 కోట్ల బకాయిలు ఉన్నట్లు కేసులు



నమోదయ్యాయి. 2019లో ముంబై ప్రత్యేక కోర్టు ఆయనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. మాల్యాను భారత్‌కు తీసుకొచ్చేందుకు 2017లో కేంద్ర ప్రభుత్వం బ్రిటన్ సర్కారు అనుమతి కోరింది. అదే ఏడాది లండన్‌లో ఆయన అరెస్టయ్యారు. తర్వాత బెయిల్ లభించినా బ్రిటన్ విడిచి వెళ్లకూడదన్న షరతు విధించారు. భారత్‌కు అప్పగించాలన్న దిగువ కోర్టు నిర్ణయాన్ని మాల్యా హైకోర్టులో సవాల్ చేశారు. అక్కడా చుక్కెదురైంది. బ్రిటన్ సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు అనుమతి కూడా లభించలేదు. అయినా ఆయన భారత్‌కు తిరిగి రాలేదు. అప్పగింతకు అడ్డుగా మరో గోప్యమైన న్యాయపరమైన అంశం ఉందని భారత ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదే సమయంలో తనను బ్రిటన్ నుంచి బయటకు వెళ్లనివ్వడం లేదని మాల్యా చెబుతున్నారు. ఇటీవల బాంబే హైకోర్టులోనూ ఇదే విషయాన్ని ఆయన తరఫు న్యాయవాదులు వెల్లడించారు. భారత్‌కు ఎప్పుడు వస్తారో చెప్పాలని కోర్టు కోరగా.. బ్రిటన్ కోర్టుల ఆంక్షల వల్ల ఇంగ్లండ్, వేల్స్ నుంచి బయటకు వెళ్లలేమని తెలిపారు. మాల్యా పాస్‌పోర్టు కూడా రద్దయిందని చెప్పారు. కింగ్‌ఫిషర్ రుణాల విషయంలో బ్యాంకులు అసలు బకాయిల కంటే ఎక్కువ మొత్తాన్ని ఇప్పటికే రికవరీ చేశాయని మాల్యా తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు.

బంగ్లాదేశ్ సైనిక విన్యాసాల్లో పేలిన చైనా తయారీ ట్యాంక్..

ఇద్దరు సైనికులు మృతి

ఢాకా: సెప్టెంబర్ 9 (మహాప్రభ)
బంగ్లాదేశ్‌లో సైనిక విన్యాసాల సందర్భంగా ఆ దేశ ఆర్మీ వినియోగిస్తున్న చైనా తయారీ ట్యాంక్ పేలింది. ఈ సంఘటనలో ఇద్దరు బంగ్లాదేశ్ సైనికులు మరణించారు. మరో సీనియర్ ఆర్మీ అధికారి గాయపడ్డారు. ఆయనను మిలిటరీ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. బుధవారం చట్టోగ్రామ్‌లోని హథజారి ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో బంగ్లాదేశ్ ఆర్మీ సైనిక విన్యాసాలు నిర్వహించింది. ఈ సందర్భంగా చైనాకు చెందిన టైప్ 59 ట్యాంక్ నుంచి ఫైరింగ్ చేశారు. అయితే ఈ సంఘటనలో ఆ



యుద్ధ ట్యాంక్ పేలిపోయింది. అందులో ఉన్న ఇద్దరు బంగ్లాదేశ్ సైనికులు మరణించారు. మరో ఆర్మీ అధికారి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ఆ అధికారిని మెరుగైన చికిత్స కోసం ఢాకాలోని కంబైన్డ్ మిలిటరీ హాస్పిటల్‌కు హెలికాప్టర్‌లో తరలించారు.కాగా, చైనా తయారీ టైప్ 59 (టీ-59) రకానికి చెందిన ట్యాంకర్లను బంగ్లాదేశ్ ఆర్మీ వినియోగిస్తున్నది. అయితే సైనిక విన్యాసాల్లో ఆ ట్యాంక్ ఎందుకు పేలింది అన్న దానికి ఖచ్చితమైన కారణం ఇంకా నిర్ధారణ కాలేదు. ఈ ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను గుర్తించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు బంగ్లాదేశ్ ఆర్మీకి చెందిన అంతర సేవల ప్రజా సంబంధాల డైరెక్టరేట్ (ఐఎస్‌పీఆర్) పేర్కొంది. మిలిటరీ డ్రిల్ సందర్భంగా చైనా తయారీ యుద్ధ ట్యాంక్ పేలుడుకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

నాతోపాటు బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?

మీడియా ప్రతినిధులపై కేరళ మాజీ సీఎం ఆగ్రహం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (మహాప్రభ)
కేరళ ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మీడియా ప్రతినిధులపై తనదైన శైలిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు గురించి స్పందించాలంటూ మీడియా ప్రతినిధులు వెంటపడడంతో ఆయన సహనం కోల్పోయారు. "నాతో పాటు బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?" అని వారిపై చిరాకుపడ్డారు. మీడియాతో మాట్లాడకుండానే కారెక్కి వెళ్లిపోయారు.వివరాల్లోకి వెళితే.. బుధవారం చంగనచేరికి వెళుతుండగా మార్గమధ్యంలో విజయన్ మధ్యాహ్నం కల్లిస్సేరిలోని పీడబ్ల్యూడీ రెస్ట్ హౌస్‌లో ఆగారు. అప్పటికే అక్కడ వేచి ఉన్న మీడియా ప్రతినిధులు, ఆయన కారు దిగగానే చుట్టుముట్టి ఈడీ కేసు గురించి ప్రశ్నలు సంధించారు. అయితే విజయన్ మౌనంగా రెస్ట్ హౌస్‌లోకి నడిచారు. విలేకరులు ఆయన్ను అనుసరిస్తూ లోపలికి వెళ్లి మళ్లీ అవే ప్రశ్నలు అడిగారు. వాష్‌రూమ్ గదిలోకి వెళ్లే



ముందు వెనక్కి తిరిగిన విజయన్ తీవ్ర అసహనంతో.. "నేను ఇక్కడికి వచ్చింది మిమ్మల్ని కలవడానికి కాదుష అన్నారు. "నేను ఎక్కడికి వెళితే అక్కడికి వస్తారా.. బాత్రూమ్‌లోకి వెళ్లినా వదలరా..?" అని ప్రశ్నించారు. అనంతరం గదిలోకి వెళ్లిపోయారు. కాసేపటి తర్వాత బయటకు వచ్చి మౌనంగానే తన వాహనంలో చంగనచేరికి వెళ్లిపోయారు. పినరయి విజయన్, ఆయన కుమార్తె టీ వీణ, అల్లుడు, ఎమ్మెల్యే పీఏ మహమ్మద్ రియాస్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ ఈడీ ఇటీవల రాష్ట్ర పోలీస్ చీఫ్‌కు సిఫార్సు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 66 (2) ప్రకారం ఈడీ తన దర్యాప్తు వివరాలను, ఆధారాలను పోలీసులకు పంపింది. ఈ నేపథ్యంలో మీడియా ఆయనను వివరణ కోరే ప్రయత్నం చేయగా ఈ ఘటన చోటుచేసుకుంది. విజయన్ మీడియా పట్ల ఇలా కఠినంగా వ్యవహరించడం ఇది మొదటిసారి కాదు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దశాబ్దాలుగా కొనసాగుతున్న వారపు కేబినెట్ అనంతర మీడియా సమావేశాన్ని రద్దు చేశారు. 2017లో తిరువనంతపురంలో బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలతో సమావేశానికి వెళ్లినప్పుడు మీడియా ప్రతినిధులను 'బయటకు వెళ్లండి' అంటూ గట్టిగా మందలించారు. ఇప్పుడు మరోసారి ఆయన తన పాత పంథానే కొనసాగించారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై మళ్లీ అఘాయిత్యాలు..

-వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువుల దారుణహత్య..!

ఢాకా:సెప్టెంబర్ 9 (మహాప్రభ)
బంగ్లాదేశ్ లో మైనారిటీలపై దాడులు ఆందోళనకరంగా మారుతున్న వేళ వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులు దారుణ హత్యకు గురయ్యారు. మృతుల్లో ఓ మహిళ కూడా ఉన్నారు. తాజా ఘటనలతో హిందూ మైనారిటీల భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నౌగావ్ జిల్లా మహాదేవ్‌పూర్ లో 45 ఏళ్ల హిందూ స్వర్ణకారుడు అలీఫ్ చంద్ర దత్తా హత్యకు గురయ్యాడు.అలీఫ్ చంద్ర దత్తా సోమవారం రాత్రి 8.30 గంటలకు మహాదేవ్‌పూర్ బజార్‌లోని తన నగల దుకాణం నుంచి ఇంటికి బయలుదేరాడు. రాత్రి 9 గంటల సమయంలో దులాల్‌పారా ప్రాంతంలోకి రాగానే కొందరు దుండగులు అతడిని అడ్డుకున్నారు. పదునైన ఆయుధంతో దాడి చేశారు. అనంతరం



అతడి వద్ద ఉన్న బంగారం, 7 లక్షల బంగ్లాదేశీ టాకాలను దోచుకుని పారిపోయారు. తీవ్రంగా గాయపడిన దత్తాను కుటుంబసభ్యులు, స్థానికులు రాజ్‌షాహీ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దత్తా మృతిచెందారు. ఇది కేవలం దోపిడీ ఘటననా..? మరేదైనా కక్ష ఉందా..? అన్నది ఇంకా తేలలేదని మహాదేవ్‌పూర్ పోలీసులు తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఇక కాక్స్‌బజార్ జిల్లా మహేశ్‌ఖాలీ ఉపజిల్లాలో 45 ఏళ్ల హిందూ మహిళ రాణి సుశీల్ హత్యకు గురైంది. సోమవారం రాత్రి 7.30 గంటల సమయంలో హోనాక్ యూనియన్‌లోని తన ఇంట్లో ఆమె వంట చేస్తోంది. దొంగతనం కోసం ఓ గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నించాడు. అతడిని గమనించిన రాణి కేకలు వేయడంతో ఆమె ముఖాన్ని పట్టుకుని పలుమార్లు కత్తితో పొడిచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను చకారియా ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపటి తర్వాత మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనలకు కొన్ని రోజుల ముందే రంగ్‌పూర్‌లో రిటైర్డ్ హిందూ ఉపాధ్యాయుడు గణపతి చక్రవర్తి, ఆయన కుటుంబంలోని మరో ముగ్గురు హత్యకు గురయ్యారు. బంగ్లాదేశ్‌లో హిందువులతోపాటు ఇతర మైనారిటీలపై దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో.. తాజాగా జరిగిన హత్యలు మరింత కలకలం రేపుతున్నాయి.

టిబెట్‌లో మళ్లీ భూకంపం..

-నేపాల్‌లో పలు ప్రాంతాల్లో ప్రకంపనలు
-5.3 తీవ్రతతో భూకంపం
-35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
-భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు
-నష్టం వివరాలు ఇంకా వెల్లడి కాలేదు
-భారత భూకంప పరిశోధన కేంద్రం ప్రకారం తీవ్రత 5.0
-గత గురువారం కూడా టిబెట్‌లో భూకంపం
-అప్పట్లో 5.1గా నమోదైన భూకంప తీవ్రత
-10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
-వరుస భూకంపాలతో టిబెట్, నేపాల్‌లో ఆందోళన



టిబెట్ లో బుధవారం భారీ భూకంపం సంభవించింది. దీని ప్రభావంతో పొరుగు దేశమైన నేపాల్ లోనూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రిక్టర్ స్కేలు పై ఈ భూకంప తీవ్రత 5.3 గా నమోదైంది. యూరోపియన్-మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ వెల్లడించింది. భూ అంతర్భాగంలో 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు ఈ సంస్థ పేర్కొన్నది.కాగా భారత జాతీయ భూకంప పరిశోధన కేంద్రం మాత్రం భూకంప తీవ్రతను 5.0 గా నిర్ధారించింది. టిబెట్‌లో సంభవించిన ఈ భూకంపం కారణంగా నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో, భయాందోళనకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ భూకంపం వల్ల సంభవించిన ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన అధికారిక వివరాలు ఇంకా వెలువడాల్సి ఉంది. గత గురువారం కూడా టిబెట్‌లో భూకంపం సంభవించింది. అప్పట్లో దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదైందని, భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది.

బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు

(మొదటి తరువాయి)

ఈ వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఒక కాంగ్రెస్ మంత్రి ఢిల్లీకి అక్రమ మార్గాల్లో మూటలు పంపుతున్నారని, గతంలో కేసీఆర్ పాలనలోనూ అదే మంత్రి బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని బండి సంజయ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఇస్తున్న ఉచిత సన్న బియ్యం, ఇళ్ల పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తమ సొంత పథకాలుగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. గతంలో రజాకార్ల పాలనను తలపించిన కేసీఆర్ సర్కార్ మెడలు వంచింది బీజేపీయేనని గుర్తుచేశారు. “నాపై 109 అక్రమ కేసులు నమోదు చేసినా నేనెప్పుడూ వెనకడుగు వేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలి. పోలీసు కేసులకు అస్సలు భయపడాల్సిన అవసరం లేదు” అని భరోసా ఇచ్చారు. దేశాన్ని సుదీర్ఘకాలం ఏలిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం కేవలం నాలుగు రాష్ట్రాలకే పరిమితమైందని, తెలంగాణలో కూడా ఆ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

ప్రశ్నలకు బదులివ్వలేకనే సస్పెన్షన్

(మొదటి తరువాయి)

విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మూడు రోజులుగా సాగుతున్న సమావేశాల్లో ఒక ప్రజా సమస్యపైనైనా సమగ్ర చర్చ జరిగిందా? ఏ ఒక ప్రభుత్వ విధానంపైనైనా స్పష్టత ఇచ్చారా? అని ప్రశ్నించారు.
సభలో తమ గొంతు వినిపించాలంటూ వేల మంది వినతులు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని తెలిసి రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజలు ఎన్నో ఆశలతో తమను కలిసి వందలాది వినతిపత్రాలు అందజేశారని హరీశ్‌రావు వెల్లడించారు. తమ బాధలను, సమస్యలను శాసనసభ వేదికగా లేవనెత్తాలంటూ ప్రజలు, ఉద్యోగులు, యువకులు నిరంతరం ఫోన్లు చేస్తూ మెసేజ్‌లు పెడుతున్నారని తెలిపారు. ప్రజలు తమ గొంతును అసెంబ్లీలో వినిపించాలని ప్రాధేయపడుతుంటే, చర్చ జరగకుండా తమను బలవంతంగా బయటకు పంపించి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇకట్లకు గురవుతున్నారని ఆరోపించారు.రాజకీయ వార్తలు చదవండి
ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ ఎప్పుడు పూర్తి చేస్తారని ఆర్టీసీ కార్మికులు, నిషేధిత జాబితా నుంచి తమ భూములను ఎప్పుడు తొలగిస్తారని రైతులు, జీవో 97ను ఎప్పుడు రద్దు చేస్తారని పాలిటెక్నిక్ విద్యార్థులు నిలదీస్తున్నారని పేర్కొన్నారు. వీటితోపాటు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు, డీఏ, పీఆర్సీ కోసం ఉద్యోగులు, కారుణ్య నియామకాల కోసం సింగరేణి కార్మికులు, పెన్షన్ల పెంపు కోసం వృద్ధులు కండ్లల్లో ఒత్తులు వేసుకొని చూస్తున్నారని, ఈ అంశాలన్నీ సభలో ప్రస్తావనకు వస్తే జవాబు చెప్పలేమన్న భయంతోనే ప్రభుత్వం తమను సస్పెండ్ చేసి పారిపోయిందని దుయ్యబట్టారు.
మైకులు కట్ చేసినా.. ప్రజాక్షేత్రంలో గొంతును నొక్కలేరు
శాసనసభలో మైకులు కట్ చేసి, సభ్యులను సస్పెండ్ చేసి బలవంతంగా గొంతు నొక్కవచ్చేమో గానీ ప్రజాక్షేత్రంలో తమ గళాన్ని ఆపడం ఎవరి తరమూ కాదని హరీశ్‌రావు స్పష్టంచేశారు. ప్రభుత్వం ఎంతగా అణచివేయాలని చూస్తే, ప్రజాసమస్యలపై బీఆర్ఎస్ పార్టీ రెట్టింపు ఉత్సాహంతో పోరాడుతుందని తేల్చిచెప్పారు. అధికారం శాశ్వతం కాదని, నియంతృత్వ వైఖరితో ఎకువ కాలం ప్రజాస్వామ్యాన్ని బందీ చేయలేరని హెచ్చరించారు. గతంలో తనకు హిట్లర్ ఆదర్శమని స్వయంగా చెప్పుకున్న రేవంత్‌రెడ్డి, నేడు అదే తరహా నియంతృత్వ పోకడలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి నిరంకుశ పాలకులు చరిత్ర ఇచ్చే తీర్పు నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. తెలంగాణ సాధించిన కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతల వ్యక్తిగత దూషణలు, రాజకీయ కక్షసాధింపు చర్యలను రాష్ట్ర ప్రజలు అత్యంత నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు.

నేడు భారత్, బంగ్లాదేశ్ సెమీస్

దుబాయ్ (యుఏఈ) :



అజేయ రికార్డుతో సెమీఫైనల్‌కు చేరుకున్న భారత మహిళల జట్టు.. నేడు ఫైనల్ బెర్త్‌పై కన్నేసి బరిలోకి దిగుతున్నారు. గ్రూప్ దశలో ఏకపక్ష విజయాలు నమోదు చేసిన హర్మన్‌ప్రీత్‌కౌర్ సేన నేడు కీలక సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. గత సీజన్‌లో బంగ్లాదేశ్ చేతిలో భంగపడిన టీమ్ ఇండియా.. నేడు ఆల్‌రౌండ్ షోతో ఫైనల్లో అడుగుపెట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంది. మహిళల ఆసియా కప్‌లో భారత్, బంగ్లాదేశ్ తొలి సెమీఫైనల్ పోరు నేడు.
జోరుమీదున్న భారత్
ఫైటిల్ ఫేవరేట్‌గా ఆసియా కప్‌లో అడుగుపెట్టిన టీమ్ ఇండియా గ్రూప్ దశలో ఆ ట్యాగ్‌కు న్యాయం చేసింది. ఓపెనర్ స్మృతీ మంధాన పరుగుల వరద పారిస్తుండగా.. స్పిన్నర్లు శ్రీ చరణి, దీప్తి శర్మలు మ్యాజిక్ చేస్తున్నారు. స్మృతీ మంధాన, షెఫాలీ వర్మ, ప్రతికా రావల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, భార్టి ఫుల్‌మాలీ తమదైన ఇన్నింగ్స్ బాకీ పడ్డారు. దీప్తి వర్మ, ప్రేమ రావత్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, నందని శర్మలు నిలకడగా రాణిస్తున్నారు. దీంతో భారత్ నేడు సెమీఫైనల్లో ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది.
బౌలర్లపైనే భారం
గత ఆసియా కప్‌లో భారత్‌పై సంచలన విజయం సాధించిన బంగ్లాదేశ్ నేడు సెమీఫైనల్లోనూ అటువంటి ప్రదర్శన పునరావృతం చేయాలనే ఆలోచనతో కనిపిస్తోంది. స్పిన్ బౌలర్ మారుఫా అక్తర్, ఫహిమా ఖాటున్, నహిదాలపై బంగ్లాదేశ్ ఎక్కువగా ఆశలు పెట్టుకుంది. భారత బ్యాటింగ్ లైనప్‌ను స్వల్ప స్కోరుకు పరిమితం చేయటమే బంగ్లాదేశ్ గేమ్ ప్లాన్‌గా కనిపిస్తోంది. దుబాయ్ పిచ్ పరిస్థితుల్లో ఎవరి బౌలింగ్ ప్రణాళికలు పట్టాలెక్కుతాయో చూడాలి.

ఫామ్‌హౌస్ కేంద్రంగా కేసీఆర్ కుట్రలు

(మొదటి తరువాయి)

అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్రకు తెరతీశారని ఆరోపించారు. శాసనసభలో బుధవారం మాట్లాడిన సీఎం.. స్పీకర్ స్థానాన్ని, ఆయన తల్లిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్పీకర్‌ను దూషించిన ఘటనను సభ్యులంతా ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. ఇలాంటి ఘటన తర్వాత కేసీఆర్ స్వయంగా స్పీకర్‌తో మాట్లాడి క్షమాపణలు చెబుతారని ప్రజాస్వామ్యవాదులు భావించారని అన్నారు.
కానీ కేసీఆర్ అలా చేయలేదని విమర్శించారు. ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమస్యలు చర్చకు వస్తే తమ గుట్టు రట్టవుతుందనే భయంతోనే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కుట్రకు తెరతీశారని ఆరోపించారు. బీఆర్ఎస్ సభ్యులను ఉసిగొల్పి సభకు పంపించారని మండిపడ్డారు. ఎక్కడైతే ఈ కుట్రకు తెరలేపిందని ఆరోపించారో.. అదే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి డప్పులు వాయించేందుకు ప్రయత్నిస్తే అక్కడ శుద్ధీకరణ చేశారని రేవంత్ అన్నారు. ఉత్తరాఖండ్‌లో ఇల్లే నిరసనలో పాల్గొన్న మైదానాన్ని శ్రీరామసేన శుద్ధీకరణ చేసిందని గుర్తుచేశారు. ఇలాంటి దురదృష్టకర ఘటన తెలంగాణలోనూ చోటుచేసుకుందని



వ్యాఖ్యానించారు. స్పీకర్ స్థానాన్ని అవమానించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని సీఎం పేర్కొన్నారు. సభలో సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజాసమస్యలపై చర్చకు సహకరించాలని కోరారు. శాసనసభ ప్రారంభానికి ముందు రోజు రాత్రి ఫామ్‌హౌస్‌లో సమావేశమై, సభను ఏ విధంగా అడ్డుకోవాలో పథకం రచించారని మండిపడ్డారు. దేశంపై దాడి చేసిన ఉగ్రవాదులకు, సభలో స్పీకర్ స్థానాన్ని, అధికారులను ఉన్మాదంతో అవమానించిన బీఆర్ఎస్ నేతలకు ఏమాత్రం వ్యత్యాసం లేదని ఘటనపై వ్యాఖ్యానించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద దళితులు నిరసన తెలిపి వచ్చిన నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేయడంపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ ఆదేశాల మేరకే తమ పార్టీ నేతలు ఈ శుద్ధీకరణకు పాల్పడ్డారని ఆ రోజే స్పష్టమైందన్నారు. సమాజాన్ని దొరలు, దళితులు అని రెండుగా విభజించే నైజం కేసీఆర్‌దని విమర్శించారు. నేలను శుద్ధి చేయాలని ఆక్రోశం వెళ్లగక్కారు. ఈ వరుస పరిణామాలపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని, కుట్రలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ ఘటనలపై సమగ్ర దర్యాప్తు కోసం అధికారి విజయ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు సభలో ప్రకటించారు. గత కొన్ని రోజులుగా జరిగిన కుట్రలు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, శాంతిభద్రతల సమస్యలు, విధుల్లో ఉన్న పోలీసులపై జరిగిన దాడులన్నింటిపై పూర్తిస్థాయి విచారణ జరుగుతుందని చెప్పారు.అసెంబ్లీ స్పీకర్ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించిన వారిని ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించదని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కొంతమంది కోర్టుల నుంచి బెయిల్ రావచ్చు కానీ, ప్రజల మనస్సుల్లో వారి పాపాలు ఎప్పటికీ చెరిగిపోవని అన్నారు. నిజాం రాజ్యాన్నే మట్టికరిపించిన తెలంగాణ గడ్డపై ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలు చేసేవారిని ఉప్పుపాతర వేయడం ఖాయమని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

తెలుగు రాష్ట్రాలకు రైల్వే లైన్లు

- రూ. 10,021 కోట్లతో భారీ మల్టీ-ట్రాకింగ్
- ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం!
- సికింద్రాబాద్ - కాజీపేట, అరక్కోణం - రేణిగుంట మార్గాలలో మల్టీట్రాకింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్
- దేశవ్యాప్తంగా 17 జిల్లాల్లో 540 కి.మీ మేర పెరగనున్న రైల్వే నెట్‌వర్క్
- 2029-30 నాటికి ప్రాజెక్టుల పూర్తికి లక్ష్యం

న్యూఢిల్లీ,
తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ పరిధిలో 17 జిల్లాల మీదుగా ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారమిక్కడ సమావేశమైన కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ. 10,021 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 540 కి.మీ. మేర భారత రైల్వే పరిధిని పెంచే ఈ ప్రాజెక్టులను 2029-30 నాటికి పూర్తి చేసేలా ప్రణాళికల రూపకల్పన జరిగినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
ప్రాజెక్టుల వివరాలు
-అరక్కోణం – రేణిగుంట 3, 4వ లైన్ – 77 కిలోమీటర్లు
– వైట్ ఫీల్డ్ – బంగారుపేట 3, 4వ లైన్ – 47 కిలోమీటర్లు
– హోసూర్ – ఒమలూర్ డబ్లింగ్ (రెండు లైన్ల



నిర్మాణం) – 147 కిలోమీటర్లు
– సేలం – కరూర్ – దిండిగల్ డబ్లింగ్ – 159 కిలోమీటర్లు
– సికింద్రాబాద్ మల్టీ ట్రాకింగ్ (ఘటకేసర్) – కాజీపేట్ – 110 కిలోమీటర్లు
ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు అనుసంధానం
పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ఆధారంగా ఈ ప్రాజెక్టులను రూపొందించారు. సమగ్ర ప్రణాళిక, భాగస్వాముల సంప్రదింపుల ద్వారా మల్టీ మోడల్ అనుసంధానతను, రవాణా సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ ప్రాజెక్టుల ఉద్దేశం. ప్రజలు, సరుకులు, సేవల రవాణాకు అంతరాయం లేని అనుసంధానతను ఇవి అందిస్తాయి. ఈ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 52 లక్షల జనాభా గల దాదాపు 2,121 గ్రామాలకు అనుసంధానాన్ని మెరుగుపరుస్తాయి.
ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టుల ద్వారా తిరుపతి, సుబ్రహ్మణ్యస్వామి ఆలయం (తిరుత్తణి), శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం (తిరుచానూరు), కోటిలింగేశ్వర దేవాలయం, శ్రీ నీల భైరవేశ్వర స్వామి ఆలయం, బంగారు తిరుపతి, కోలార్ బంగారు గనులు, హోగెనక్కల్ జలపాతం, హోసూర్ కోట, మెట్టూర్ డ్యామ్, కొడైకెనాల్ కొండలు, సత్యమంగళం వన్యప్రాణుల అభయారణ్యం, నమక్కల్ ఆంజనేయర్ ఆలయం, నమక్కల్ కోట, కళ్యాణ పశుపతేశ్వర ఆలయం, యాదగిరిగుట్ట ఆలయం, భువనగిరి కోట, సురేంద్రపురి, స్వర్ణగిరి ఆలయం వంటి దేశవ్యాప్తంగా ఉన్న పలు ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు రైలు అనుసంధానం మెరుగవుతుంది. బొగ్గు, సిమెంట్, ఇనుము, ఉక్కు, కంటైనర్లు, ఆటోమొబైల్స్, ఆహారధాన్యాలు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువులు వంటి వస్తువుల రవాణాకు ఈ ప్రాజెక్టులు కీలక మార్గాలు. ఈ పెంపుదల ద్వారా ఏటా అదనంగా 47 ఎంటీపీఏ (ఏడాదికి మిలియన్ టన్నుల) సరుకు రవాణా సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు.

తెలంగాణలో కర్ణాటక రూల్స్!

(మొదటి తరువాయి)

వార్తలు ప్రచారం చేసే వారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.5 లక్షల నుంచి 10 లక్షల జరిమానా విధించే విధంగా కఠిన చట్టాలను అమలు చేయనున్నారు. అదేవిధంగా తప్పుడు వార్తలకు సంబంధించిన కేసులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి కోర్టుకు ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించనున్నారు. ఈ చర్యలు తప్పుడు సమాచారం వల్ల జరిగే నష్టాన్ని తగ్గించి, బాధితులను త్వరగా శిక్షించడానికి దోహద పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ జీవోలను కూడా మార్ఫింగ్ చేయడంపై సర్కారు సీరియస్‌గా పరిగణిస్తోంది.
కొత్త చట్టాలకు శ్రీకారం
సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫోటోలు, బాడీ షేమింగ్‌లు, తప్పుడు కథనాల కట్టడికి కొత్త చట్టాలకు శ్రీకారం చుడుతోంది. ఇకపై వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టా, యూట్యూబ్‌లో రాజకీయ నేతలపై అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకర, అవమానకర రీతిలో సందేశాలు, ఇరువర్గాల ను రెచ్చగొట్టే విధంగా అనుచిత పోస్టులపై ఫేక్‌న్యూస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయనున్నారు. వెరసి రాష్ట్రంలో సోషల్‌మీడియాలో గీత దాటితే కేసులు నమోదు కటకటాల పాలు చేసేందుకు ప్రభుత్వం కొత్త చట్టాల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.
ప్రత్యేక సెల్
రాష్ట్ర పోలీసు శాఖలో సోషల్ మీడియాకు మూకు తాడు వేసేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. అటు రాజకీయ, ఇటు పోలీస్ శాఖలపై వ్యక్తిగత దూషణలకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకునేందుకు స్పెషల్ టీంలను రంగంలోకి దించనున్నారు. సామాజిక మాధ్యమాలలో ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వీరిపై ఇప్పటి వరకు ఐటీ చట్టం కింద కేసులు, రౌడీషీట్లు తెరవడంతో పాటు వారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేసేందుకు సర్కారు సమాయత్త మౌతోంది. రెచ్చగొట్టే పోస్టులను, ఫోటోలను, వీడియోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకోవడం, షేర్ చేయడం కూడా నేరంగా పరిగణించనున్నారు.
ఊరు.. పేరు లేని పీడీఎఫ్ పత్రికలపై
ఆర్ఎన్ఐ, ఊరుపేరు మార్కెట్లో దర్శనమిస్తున్న పీడీఎఫ్ పత్రికలపై పోలీసులు ఉక్కుపాదం మోపనున్నారు. టీఎల్ నంబరు లేకుండా పత్రికలలో ఊహాజనిత వార్తలు ప్రచురించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ఈ తరహా పీడీఎఫ్ పత్రికలను గుర్తించాలని పీఆర్ఓజిఐ రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖకు ఆదేశాలిచ్చింది. ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా మేరకు పోలీసులు సైతం జిల్లాలలోని పీడీఎఫ్ పత్రికల సమాచారాన్ని సేకరించి స్థానిక పోలీసు లకు నివేదిక ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇక పోలీసు యంత్రాంగం ఊరు, పేరు లేని పత్రికలను నిర్వహిస్తున్న వారిపై తగినచర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది.

తీవ్రమైన 'జల' యుద్ధం

జనరల్ డెస్క్)
మధ్యప్రాచ్యంలో 'జల' యుద్ధం తీవ్ర మైంది. అమెరికా సైనిక దళాలు మంగళవారం ఐదు ఇరాన్ చమురు ట్యాంకర్లపై దాడి చేశాయి. వీటిలో ఒక దానిని నీటిలో ముంచేశాయి. దీనికి ప్రతీకారంగా అమెరికా నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. అంతేకాక జోర్డాన్‌లోని అమెరికా సైనిక ఆస్తులను లక్ష్యంగా చేసుకొని వరుసగా బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. ఇదిలావుండగా అమెరికా-ఇరాన్ ఘర్షణలు, సౌదీ అరేబియాలో హౌతీల దాడుల నేపథ్యంలో చమురు ధర బుధవారం బ్యారల్‌కు వంద డాలర్లు దాటింది. జూలై తర్వాత చమురు ధర ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో నాలుగు ముడి చమురు రవాణా నౌకలపై, పర్షియన్ గల్ఫ్‌లో ఇరాన్ చమురు ఎగుమతులకు కేంద్రంగా ఉన్న ఖర్గ్ దీవి సమీపంలో ఓ నౌకపై దాడి చేశామని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) తెలిపింది. వీటిలో ఎం/టీ రెస్కో అనే నౌక మంటల్లో చిక్కుకొని గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో మునిగిపోయింది. తాను లక్ష్యంగా చేసుకున్న నౌకలపై దాడి చేయడానికి ముందు వాటిని వదిలేసి వెళ్లిపోవాలని సిబ్బందిని అమెరికా దళాలు ఆదేశించాయి. రెండు నౌకలలోని సిబ్బందిని లైఫ్‌బోట్లలో ఒడ్డుకు చేర్చారు. గత రెండు రోజులుగా తన నౌకలపై ఇరాన్ రెండుసార్లు దాడులకు ప్రయత్నించడంతో అమెరికా ప్రతిదాడులకు దిగింది. అమెరికా నౌక ఇరాన్ క్షిపణులను తప్పించుకొని ప్రాంతీయ జలాలలో గస్తీని కొనసాగిస్తోందని సెంట్‌కామ్ తెలియజేసింది. అమెరికా దాడులపై మండిపడిన ఇరాన్ సేనలు జోర్డాన్‌పై పెద్ద ఎత్తున క్షిపణు లను ప్రయోగించాయి. అమెరికా దళాలు ఉపయోగిస్తున్న ముపఫ్సాక్ సాల్టీ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు జరిపాయి. ఇరాన్ వైపు నుంచి 20 బాలిస్టిక్ క్షిపణులు దూసుకొచ్చాయని, వాటిలో 18 క్షిపణులను తమ గగనతల రక్షణ వ్యవస్థలు విజయ వంతంగా ధ్వంసం చేశాయని, రెండు క్షిపణులు నిర్జన ప్రాంతాలలో పడ్డాయని జోర్డాన్ చెప్పింది. కాగా బహెరెన్, కువైట్ ఓడరేవుల సమీపంలో ఉన్న చమురు ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. నౌకలు లంగరు వేసి ఉన్నా లేదా ఓడరేవులలో నిలిచి ఉన్నా వెంటనే వదిలేయాలని ఐఆర్‌జీసీ సూచించింది. అయితే ఇరాన్ తమ నౌకలపై దాడి చేసిన ప్రతిసారీ తాము ప్రతీకార దాడులు జరుపుతామని కొలంబియా పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో హెచ్చరించారు.



డిఫెన్స్‌పై భారత్ ఫోకస్!

నేషనల్ బ్యూరో:



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రేపు (శుక్రవారం) భారత్‌కు రానున్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం కోసం ఆయన వస్తున్నారు. సెప్టెంబరు 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత మంటపంలో ఈ సదస్సు జరుగుతుంది. అంతకుముందే మోడీతో పుతిన్ కీలక భేటీలో పాల్గొంటారని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. ఈ సమావేశంలో డిఫెన్స్ సహకారం పైనే ఇరుదేశాధినేతలు ప్రధానంగా చర్చిస్తారని తెలుస్తోంది. ముఖ్యంగా ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు, రష్యా తయారు చేసిన ఐదో తరం సు-57 ఫైటర్ జెట్, బ్రహ్మోస్ మిస్సైల్స్ అప్‌గ్రేడ్ చేయడంపై మోడీ, పుతిన్ చర్చించనున్నట్లు సమాచారం. మిలిటరీ, టెక్నికల్ సహకారంపై ఈ భేటీలో ప్రధానంగా ఫోకస్ పెట్టనున్నట్లు రష్యా అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలియజేశారు. కొంతకాలంగా తమ ఐదో తరం సు-57 ఫైటర్ జెట్‌లను భారత్‌కు అమ్మడంతోపాటు, వాటి టెక్నాలజీని కూడా పూర్తిగా భారత్‌కు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు రష్యా పలుమార్లు చెప్పిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం భారత్ కూడా ఐదో తరం ఫైటర్ జెట్స్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. అలాగే ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత రక్షణలో కీలక పాత్ర పోషించిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను కూడా అదనంగా కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. స్వయంగా పుతిన్ వచ్చి రక్షణ చర్చలు జరపనున్న నేపథ్యంలో.. బ్రిక్స్ సమావేశం కన్నా ఈ భేటీపై అంతర్జాతీయంగా ఫోకస్ పెరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు.
ఎస్-400 డెలివరీలపై చర్చ
రష్యాతో ఐదు ఎస్-400 ట్రయంఫ్ సిస్టంల కోసం 2018లోనే 5.43 బిలియన్ డాలర్ల ఒప్పందాన్ని భారత్ చేసుకుంది. వీటిలో మూడింటిని రష్యా ఇప్పటికే డెలివరీ చేయగా.. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా మిగతా రెండింటి డెలివరీ ఆలస్యమైంది. వీటిని ఈ ఏడాదిలోనే అందిస్తామని రష్యాస్తోంది. ఇక వ్యూహాత్మకంగా మరింత కీలకమైన అంశం సు-57 ఫైటర్ జెట్స్ అని చెప్పొచ్చు. ఈ జెట్స్‌ను భారత్‌కు అమ్మే అంశం పుతిన్ ఎజెండాలో ప్రధానంగా ఉందని పెస్కోవ్ తెలిపారు. భారత వాయుసేన తమ కాంబ్యాట్ ఎయిర్‌క్రాఫ్ట్ సంఖ్యను బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న వేళ.. ఈ ఐదో తరం ఫైటర్ జెట్ ఎయిర్‌ఫోర్స్‌కు అందితే ఐఏఎఫ్‌కు అనూహ్య బలం చేకూరనుంది. భారత్ మాత్రం కేవలం జెట్స్ కొనడం కంటే వాటి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేసుకొని, స్థానికంగానే సు-57 జెట్స్‌ను తయారు చేయాలని ఆలోచిస్తోంది. భారత సైంటిస్టులు ఈ విచారాలు అడుగుతున్నట్లు పెస్కోవ్ కూడా ధ్రువీకరించారు. వీటితోపాటు భారత సూపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ 'బ్రహ్మోస్'ను అప్‌గ్రేడ్ చేసే అంశంపై కూడా పుతిన్, మోడీ భేటీలో చర్చ జరగనున్నట్లు పెస్కోవ్ వెల్లడించారు.

సంపాదకీయం

యుద్ధ విరమణ దిశగా సాగని చర్చలు!!



రష్యా– ఉక్రెయిన్ మధ్య చాలా కాలంగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. యుద్ధ విరమణకు అనేక దఫాలుగా చర్చలు జరిగిన ఎ ఒక్కటీ కొలిక్కిరాలేదు. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గంట పాటు ఫోన్ ద్వారా సంభాషించారు. ఈ సంభాషణలో శాంతి చర్చకర్తలైన స్టీవ్ విట్కాఫ్ మరియు జారెడ్ కుష్నర్ రష్యా మరియు ఉక్రెయిన్‌లో చేసిన సందర్శన ఫలితాలను చర్చించారు. ట్రంప్ పుతిన్‌కు ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధానికి త్వరగా ముగింపు కావాలని కోరారు, ఇది అమెరికా–రష్యా సంబంధాలను పూర్తిగా పునరుద్ధరించడానికి సహాయపడుతుందని క్రెమ్లిన్ తెలిపింది. ఈ సందర్భంగా, పుతిన్ యూరోప్ పట్ల రష్యాకు దురాశలు లేవని ట్రంప్‌కు హామీ ఇచ్చారు. పుతిన్ విదేశీ వ్యవహారాల సలహాదారు యూరీ ఉషాకోవ్, పుతిన్ మరియు ట్రంప్ మధ్య జరిగిన ఈ గంటల సంభాషణ 'సంఘటితమైన మరియు చాలా స్పష్టమైనది' అని పేర్కొన్నారు. విట్కాఫ్ మరియు కుష్నర్ చేసిన సందర్శన ఫలితాలను మాస్కో సానుకూలంగా చూస్తుందని ఆయన చెప్పారు. 'డొనాల్డ్ ట్రంప్ యుద్ధాన్ని త్వరగా ముగించాలనే తలంపును స్పష్టంగా వ్యక్తం చేశాడు, ఇది అమెరికా మరియు రష్యా మధ్య సంబంధాలను పునరుద్ధరించడానికి అద్భుతమైన అవకాశాలను తెరవగలదు' అని ఉషాకోవ్ చెప్పారు. 'ఈ దృష్టిలో, ఇది వాణిజ్య మరియు ఆర్థిక సంబంధాలపై ప్రత్యేక ప్రభావం చూపుతుంది, రెండు దేశాలకు భారీ లాభాలను అందించగలదు. ట్రంప్ తన అధ్యక్షతలో ఒక ప్రగతి సాధించాలని ఆసక్తిగా ఉన్నాడు. ఈ దృష్టిని పుతిన్ మద్దతు ఇచ్చారు'. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం ముగించేందుకు ట్రంప్ మరియు పుతిన్ మధ్య జరిగిన ఈ సంభాషణలో యూరోపియన్ దేశాల పట్ల రష్యా యొక్క దురాశల గురించి చర్చ జరిగింది. 'యూరోప్ పట్ల మాకు ఏ దురాశలు లేవు' అని ఉషాకోవ్ చెప్పారు. ఈ కాల్‌పై వైట్ హౌస్ లేదా అమెరికా అధ్యక్షుడి నుండి వెంటనే స్పందన లేదు. అమెరికా శాంతి చర్చకర్తలు జారెడ్ కుష్నర్ మరియు స్టీవ్ విట్కాఫ్ మాస్కో మరియు కీవ్‌లో పుతిన్ మరియు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలొదిమిర్ జెలెన్స్కీతో వేర్వేరు చర్చలకు వెళ్లారు. ఈ సమావేశాలు యుద్ధాన్ని ముగించేందుకు ప్రధానమైన ప్రగతి సాధించలేకపోయాయి, మరియు రెండు దేశాలు శుక్రవారం జరిగిన శాంతి విరమణ తర్వాత తమ వాయు యుద్ధాన్ని కొనసాగించాయి. మంగళవారం స్థానిక అధికారులు తెలిపిన ప్రకారం, రష్యా కీవ్ నగరాన్ని డ్రోన్లు మరియు మిస్సైల్‌లతో బాంబు విసిరినప్పుడు రెండు వ్యక్తులు మరణించారు. మరోవైపు, ఉక్రెయిన్ దాడిలో క్రిమియాలో రెండు వ్యక్తులు మరణించారు. ఇటీవల నెలలుగా, రష్యా మరియు ఉక్రెయిన్ ఒకదానికొకటి నష్టపరిహారం చెల్లించేందుకు తమ వాయు యుద్ధాన్ని పెంచాయి. ఈ రోజు ముందుగా, రష్యా అధ్యక్షుడి ప్రాతినిధి దిమిత్రి పెస్కోవ్, 'రష్యాకు విజయానికి దగ్గరగా ఉన్నామని' చెప్పారు, 'విజయం చాలా దగ్గరగా ఉంది' అని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు అంతర్జాతీయ రాజకీయాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థ , దౌత్య సంబంధాల నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం కీలక ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య బంధం, అంతర్జాతీయ రవాణా ప్రాజెక్టులతో పాటు ముఖ్యంగా సుదీర్ఘంగా సాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత ముగింపు పలకడమే లక్ష్యంగా ఈ భేటీ సాగనుందని రష్యా అధికారిక కార్యాలయం 'క్రెమ్లిన్' ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పష్టం చేశారు. 11న దిల్లీ వేదికగా భారత్ అధ్యక్షతన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్న విషయం తెలిసిందే. ఆ సమావేశానికి ముందే మోదీ – పుతిన్ ఒకరిని ఒకరు కలవబోతున్నారు. అనంతరం ఇరు దేశాల ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నట్లు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి పెస్కోవ్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. యుద్ధ పరిష్కారం కోసం భారత్ చూపిస్తున్న నిబద్ధతను, చొరవను రష్యా మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని ఆయన వెల్లడించారు. అసలు తాము ఎప్పుడూ యుద్ధాన్ని కోరుకోలేదని, గతంలో మొదలైన ఈ వివాదానికి శాంతియుతంగా చుక్కాని పెట్టడానికే రష్యా ప్రయత్నిస్తోందని చెప్పారు. రష్యా, ఉక్రెయిన్ , అమెరికా మధ్య మళ్లీ శాంతి చర్చలు ప్రారంభమవుతాయని తాము ఆశిస్తున్నామని, శాంతి పునరుద్ధరణ కోసం భారత్‌తో పాటు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు కూడా ఆహ్వానించదగినవేనని కొనియాడారు. శాంతి ప్రక్రియ ముందుకు సాగాలంటే కేవలం తమ వైపు నుంచే కాకుండా ఉక్రెయిన్ నుంచి కూడా అంతే సుముఖత ఉండాలని రష్యా స్పష్టం చేసింది. కొన్ని ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌ను నిరంతరం రెచ్చగొడుతూ శాంతి చర్చలను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్నాయని పెస్కోవ్ సంచలన ఆరోపణలు చేశారు. అయితే ఆ విదేశీ కుట్రలు ఫలించకుండా తాము అడ్డుకుంటామని, శాంతి మార్గంలోనే పరిష్కారాన్ని అన్వేషిస్తామని పునరుద్ఘాటించారు. ఈ ఇరువురి భేటీలో నైనా రష్యా యుద్ధం ముగింపుకు స్పష్టి పలకాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

హాస్టల్ వార్డెన్ పై సస్పెన్షన్





GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DISTRICT COLLECTOR :: WANAPARTHY

No.Rev/A1/Misc/0004/2026 Date :08-09-2026

PROCEEDINGS

Present: Adarsh Surabhi, I.A.S.,
Collector & District Magistrat
Wanaparthy.

Sub: TGSCSCL - PDS - W&M - Wanaparthy - Government BC College (Boys) Hostel, Wanaparthy - Allegations regarding non-maintenance of hostel registers and irregularities relating to issue/receipt of Govt. rice - Enquiry conducted by the Tahsildar, Wanaparthy - Suspension of Sri S.Narender Reddy, Warden/Hostel Welfare Officer - Orders - Issued.

Ref: 1.Orders of the Additional Collector (Revi, Wanaparthy, Dt:21.08.2026.
2.Tahsildar, Wanaparthy, Lr.No.C/644/2026, dated 21.08.2026.
3. Statement submitted by the HWO Govt BC College, Boys Hostel Wanaparthy Dt.21.08.2026
4.DBCDO Wanaparthy Memo No.A79/2026 Dt.22.08.2026
5.Explanation of the Hostel Welfare Officer, Government BC College (Boys) Hostel, Wanaparthy District Dt:24.08.2026.
6.Note orders of the Dist. Collector, Wanaparthy Dt: 04.09.2026.

*****

ORDER:

Whereas, certain allegations were received regarding the functioning of the Government BC College (Boys) Hostel, Wanaparthy, Wanaparthy District, particularly with regard to non-maintenance/updating of the prescribed hostel registers and irregularities relating to the receipt, accounting and availability of Govt Rice allotted to the said hostel.

Therefore, pursuant to the orders of the Additional Collector (Revenue), Wanaparthy, dated 21.08.2026, the Tahsildar, Wanaparthy, conducted an inspection/enquiry into the allegations and verified the available records, registers and physical stock of the hostel and during the course of inspection and verification, it was noticed that the Stock Register of the hostel contained entries only up to 17.08.2026 and that the prescribed Stock Register and Attendance Register had not been maintained/updated thereafter and on physical verification of the hostel store room, 5.50 quintals of rice were found available. It was further noticed that, as per the Truck Chit No. TS33 T 4074, a document was available for transportation of 25.00 quintals of rice to the said hostel. However, the indent submitted by the hostel reflected a requirement of 46.34 quintals of rice, and the entire quantity mentioned in the indent was not received/supplied to the hostel in one lot.

Further, with regard to the receipt of 15.00 quintals of rice reportedly received on 13.08.2026, the corresponding receipt entries/records were not produced before the Enquiry Officer during the Inspection. On being asked to explain the same, the Hostel Welfare Officer stated orally that the said rice had been received on his request.

An explanation has been called for by the DBCDO vide read 4th cited. Sri S.Narender Reddy, Hostel Welfare officer, Government BC College (Boys) Hostel, Wanaparthy furnished his explanation vide read 5th cited and verified the same with available stock and issue registers and found variations and not in satisfactory. Accordingly, the Hostel



Welfare officer, is liable to be placed under suspension pending further disciplinary proceedings and enquiry into the above allegations.

In exercise of the powers conferred by sub-rule (1) & (2) (A) of Rule 8 of Telangana State Civil Services (CC&A) Rules, 1991 the Government of Telangana, I hereby, place the said **Sri Narender Reddy, Warden/Hostel Welfare Officer, Government BC College (Boys) Hostel, Wanaparthy District** under Suspension with immediate effect and he shall continue to be under suspension until conclusion of disciplinary proceedings relating to this case.

Whereas, during the period of suspension, the said Sri S. Narender Reddy, Warden/Hostel Welfare Officer, Government BC College (Boys) Hostel, Wanaparthy District will be paid subsistence allowance, which shall be 50% of basic pay and allowances as admissible to him.

Whereas, during the period of suspension Sri S. Narender Reddy, Warden/Hostel Welfare Officer, Government BC College (Boys) Hostel, Wanaparthy District shall not leave the head quarter without obtaining permission of the undersigned.

Digitally signed by
ADARSH SURABHI
Date: 08-09-2026
18:10:30

Collector & District Magistrate
Wanaparthy District

To
Sri S. Narender Reddy, Warden/Hostel Welfare Officer, Government BC College (Boys) Hostel, Wanaparthy.

Copy Submitted to the Commissioner, BC Welfacre Department, Hyderabad with a request to ratify the same.
Copy to the Additional Collector (Revenue), Wanaparthy.
Copy to the District BC Welfare Officer, Wanaparthy with a direction to serve the order to the individual under proper acknowledgement and make necessary alternative arrangements.
Copy to the District Treasury Officer concerned.
Copy to the District Manager, TGSCSCL, Wanaparthy, for information.

ఉమ్మడి మహబూబ్‌నగర్
జిల్లా సెప్టెంబర్ 9 (మహాప్రభ)
వనపర్తి బీసీ హాస్టల్ వార్డెన్ నరేందర్ రెడ్డిపై సస్పెన్షన్ ఎం.ఎల్.ఎస్ పాయింట్ గోదాం ఇంచార్జీ మహేష్ సస్పెండ్ ఇద్దరినీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఇది అవినీతి, **అక్రమాలపై ప్రభుత్వ చర్యలకు నిదర్శనం:**
బంజారా విద్యార్థి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్ పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు పవన్ కుమార్ బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్
వనపర్తి జిల్లా ప్రభుత్వ బీసీ కాలేజ్ బాలుర హాస్టల్ వార్డెన్/హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. నరేందర్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్ ఆదర్శ్ సురభి 08-09-2026న ఉత్తర్వులు జారీ చేయడం స్వాగతించదగ్గ పరిణామమని బంజారా విద్యార్థి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్ అన్నారు.
తెలంగాణ సివిల్ సర్వీసెస్ (సి సి ఏ) రూల్స్, 1991లోని రూల్ 8(1), 8(2)(ఏ) కింద ఉన్న అధికారాలను వినియోగిస్తూ నరేందర్ రెడ్డిపై సస్పెన్షన్ విధించడం జరిగింది. క్రమశిక్షణా విచారణ పూర్తయ్యే వరకు ఆయన సస్పెన్షన్‌లో కొనసాగుతారని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.
విద్యార్థుల సంక్షేమంపై రాజీ వద్దు
బీసీ హాస్టళ్లలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఆహారం, బియ్యం, మెస్ నిర్వహణ, హాజరు, నిధులు, ఇతర సంక్షేమ సదుపాయాల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదని శివనాయక్ డిమాండ్ చేశారు.
హాస్టల్ విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే, వారు ఎంతటి స్థాయిలో ఉన్నా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.
సస్పెన్షన్ మాత్రమే కాకుండా సమగ్ర విచారణ జరపాలి
నరేందర్ రెడ్డిపై కేవలం సస్పెన్షన్‌తో విషయం ముగించకుండా, ఆయనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని శివనాయక్ డిమాండ్ చేశారు.
- హాస్టల్ స్టాక్ రిజిస్టర్
- బియ్యం ఇండెంట్, రైస్ రిసీవింగ్ రికార్డులు
- మెస్ బిల్లులు, డైట్ బిల్లులు
- విద్యార్థుల హాజరు రిజిస్టర్లు
- మెస్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు
- కాస్మెటిక్, మెడికల్, కాంటింజెన్సీ బిల్లులు
- గోదాం/ ఎంఎల్ఎస్ నుంచి బియ్యం సరఫరా వివరాలు
- గత సంవత్సరాల ఆడిట్ నివేదికలు
- సంబంధిత అధికారుల తనిఖీ నివేదికలు
వీటన్నింటినీ విచారణలో భాగంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.
తప్పు నిర్ధారణ అయితే ప్రభుత్వ నిధుల రికవరీ చేయాలి
విచారణలో ప్రభుత్వ నిధులు, విద్యార్థుల హక్కులకు సంబంధించిన సదుపాయాలు లేదా హాస్టల్ సరుకుల విషయంలో అక్రమాలు జరిగినట్లు తేలితే, బాధ్యులపై చట్టపరమైన మరియు శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ నష్టాన్ని పూర్తిగా రికవరీ చేయాలని శివనాయక్ డిమాండ్ చేశారు.
అలాగే విచారణను పారదర్శకంగా నిర్వహించి, నివేదికను ప్రజలకు వెల్లడించాలని కోరారు.
బీసీ వెల్ఫేర్ కమీషనర్ రాటిఫికేషన్‌పై స్పష్టత ఇవ్వాలి
జిల్లా కలెక్టర్ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులను బీసీ వెల్ఫేర్ కమీషనర్ , హైదరాబాద్ రాటిఫై చేయాల్సిందిగా కోరిన నేపథ్యంలో, ఆ రాటిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసి, తదుపరి క్రమశిక్షణా చర్యలను ఆలస్యం చేయకుండా కొనసాగించాలని శివనాయక్ అన్నారు.విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన విషయంలో ఒకరికి ఒక న్యాయం, మరొకరికి మరో న్యాయం ఉండకూడదు. అన్ని హాస్టళ్లలో ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలి. తప్పు చేసిన వారిపై రాజకీయ, అధికార ఒత్తిళ్లకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలి అని శివనాయక్ స్పష్టం చేశారు.

పాఠశాలల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

, మంథని, సెప్టెంబర్ 9 (మహాప్రభ)
మంథని మండలంలోని ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాల, భట్టుపల్లి ఎంపీపీఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల, మల్లారం ఎంపీపీఎస్ పాఠశాల, ఆరెంద జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, స్వర్ణపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలను కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయిపై సంబంధిత అధికారులను, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంథని మండలం వెంకటాపూర్ నుంచి ఆరెంద వరకు ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించే పనులను వెంటనే క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి విస్తరణ పనులు పూర్తయ్యే వరకు ప్రస్తుతం ఉన్న రహదారిపై ఏర్పడిన గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంథని మండలం ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, పెయింటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో మంజూరైన అదనపు తరగతి గది నిర్మాణాన్ని నెల రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల్లో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి



చేసి, విద్యార్థులు కొత్తగా కల్పించిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని తెలిపారు.
ప్రతి విద్యార్థికి కనీస విద్యా నైపుణ్యాలు కల్పించాలి
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి విద్యార్థికి కనీసం చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు ఉండేలా బోధన అందించాలని ఆదేశించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా శ్రద్ధ చూపాలని తెలిపారు.
విద్యార్థుల హాజరుపై నిరంతర పర్యవేక్షణ
ప్రతి విద్యార్థి ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు తక్కువగా ఉన్నట్లయితే సంబంధిత తల్లి, దండ్రులతో నిరంతరం సంప్రదించి, కారణాలను తెలుసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి పాఠశాలలో నెలకోసారి తల్లి, దండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, అభ్యసన సామర్థ్యాలపై తల్లిదండ్రులకు వివరించి వారి సహకారం తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థుల పట్ల మనం చూపించే శ్రద్ధ మన బోధనలోనూ, విద్యార్థుల అభ్యసనలోనూ స్పష్టంగా కనిపించాలి. ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేయాలి సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎంపీడీవో శ్రీజ రెడ్డి, ఎంపిఓ షబ్బీర్ పాషా ఏఈ పిఆర్ జగదీశ్ సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

మంథనిలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహించిన గణాంక శాఖ అధికారులు

మంథని, సెప్టెంబర్ 9 (మహాప్రభ)
జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే పీఎల్ఎఫ్ఎస్ 2026లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మంథని పట్టణంలో సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మంథని ఆర్డీవో సురేష్, తహసీల్దార్ ఆరిఫోద్దిన్, ఎంపీడీవో శ్రీజ, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మేనేజర్ శారదలను కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయ గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో కుటుంబాల సాధారణ



వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెల ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులతో పాటు జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా నమోదు చేస్తామని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచి, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి సందేహాలకు తావులేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని డివైస్ఓ వెంకటేశ్వర్లు, మంథని ఎంపీఎస్ఓ సంధ్యారాణి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

నేడే "చలో హైదరాబాద్"

-టీఎస్ యుటిఎఫ్, ఎం జె పి స్టేట్ శాఖ సెక్రటరీ కొండ్రపల్లి శ్రీను పిలుపు



దేవరకొండ సెప్టెంబర్ 9 (మహాప్రభ)
సెప్టెంబర్ 10వ తేదీ గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో టీజీజేఏసీ, టీఎస్‌యుటీఎఫ్‌ద టీఎస్ యుటిఎఫ్ ఎం జె పి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే "చలో హైదరాబాద్" సభను విజయవంతం చేయాలని టీఎస్‌యుటీఎఫ్ ఎంజేపీ శాఖ స్టేట్ సెక్రటరీ కొండ్రపల్లి శ్రీను పిలుపునిచ్చారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ముఖ్యమైన డిమాండ్లు:
సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి. పెండింగ్‌లో ఉన్న ఆర్‌డీఏలను వెంటనే విడుదల చేయాలి. ఇప్పటికే ఆలస్యమైన పీఆర్సీని వెంటనే ప్రకటించాలి. నూతనంగా ప్రవేశపెట్టిన ఈహెచ్ఎస్‌ను అన్ని గురుకుల సొసైటీల ఉపాధ్యాయులకు వర్తింపజేయాలి. ఎటువంటి షరతులు లేకుండా సక్రమంగా అమలు చేయాలి. గురుకుల ఉద్యోగులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న ఈ "చలో హైదరాబాద్" సభకు ఉపాధ్యాయులు, గురుకుల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీఎస్‌యుటీఎఫ్ ఎంజేపీ శాఖ స్టేట్ సెక్రటరీ కొండ్రపల్లి శ్రీను ఒక ప్రకటనలో కోరారు.

నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో వడ్డ్య రమేష్



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 9 (మహాప్రభ)
కొండ మల్లేపల్లి మండలం చెందిన పత్రిక విలేకరి కుంభం శిరీష –, గిరి గౌడ్ కుమార్తె కుమారుడు హేమ శ్రీ మనీష్ లా నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో విజయ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్.దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్డ్య రమేష్.ఈ కార్యక్రమంలో పెద్దిశెట్టి సత్యం, చనగొని శివ గౌడ్ ,మాజీ సర్పంచ్ రామ కృష్ణ ,రజినీ ,వార్డు సభ్యులు చింటూ ,కుంభం రవి. కోటేష్ , దుర్గ.తదితరులు పాల్గొన్నారు.

చందంపేట మండల బిఆర్ఎస్. పార్టీ నాయకుడు అరెస్ట్.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 9 (మహాప్రభ)
చందంపేట మండల పరిధిలో.జాతిపిత మలిదశ ఉద్యమనాయకుడుతెలంగాణ తొలి ముఖ్యమంత్రి . కె చంద్రశేఖర రావు అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్.ని చట్టపరమైనచర్యతీసుకోవాలని చందంపేట మండల పోలీస్ స్టేషన్లో బి ఆర్ఎస్ పార్టీ తరఫున ఫిర్యాదు చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకుడైన జర్పుల లోక్య నాయక్ బుధవారం ఉదయం 5 గంటలకు చందంపేట పోలీసు అధికారులు ప్రివెంటు అరెస్టు చేశారు తప్పు చేసిన వ్యక్తులను విడిచి పెట్టి నీతి నిజాయితీగా పనిచేస్తున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయిస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని సర్పంచ్ ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జరుపుల లోక్య నాయక్ తెలిపారు

సబ్ కలెక్టర్ కరోలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీఐ సమాచార హక్కు ప్రచార్ సమితి ప్రతినిధులు.



దేవరకొండ. సెప్టెంబర్ 9 (మహాప్రభ)
దేవరకొండకు నూతనంగా విచ్చేసిన సబ్ కలెక్టర్ కరోలిన్ .ఆర్టీఐ ప్రచార్ సమితి ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీఐ సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాట్రావత్ రాజు నాయక్ మాట్లాడుతూ, దేవరకొండ ప్రాంతంలో ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెంపొందించేందుకు సమాచార హక్కు ప్రచార్ సమితి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నూతన సబ్ కలెక్టర్ కరోలిన్ ఆధ్వర్యంలో దేవరకొండ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందాలని సమితి నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేష్ నాయక్, సీనియర్ సలహాదారుడు లక్ష్మీనారాయణ, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నారమోని హరీష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగుల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామావత్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లి మూడోవ వార్షికోత్సవంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్.దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్డ్య రమేష్



దేవరకొండ సెప్టెంబర్ 9 (మహాప్రభ)
దేవరకొండ టౌన్ ముత్యాలమ్మ బజార్ లో కొలువైన శ్రీ ముత్యాలమ్మ తల్లి మూడోవ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయము దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి.ఆర్ ఎస్.దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్డ్య రమేష్ అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అనంతరం అమ్మవారి కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుండాల అంజయ్య యాదవ్, నేతల వెంకటేష్,పంగ అజయ,నక్క వెంకటేష్ ,పెద్దిశెట్టి సత్యం, మాజీ సర్పంచ్ రామకృష్ణ, రామావత్ రమేష్, నీలా రవి బాలాజీ, అరుణ్ ,చింటూ ,కోటేష్, దుర్గా, అయ్యగారు ఫణి , మహేష్, శివ,భక్తులు పాల్గొనారు

దేవరకొండ లో శాంతి సమావేశం



దేవరకొండ సెప్టెంబర్ 9(మహాప్రభ)
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో శాంతి సమావేశం సబ్ కలెక్టర్ కరోలిన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు సంఘాల నాయకులు మండల నిర్వాహకులు హాజరయ్యారు. సబ్ కలెక్టర్ కరోలిన్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని మతాలను గౌరవిస్తూ వినాయక చవితి జరుపుకోవాలని తెలిపారు.వివిధ డిపార్ట్మెంట్ లకు సంబంధించిన అధికారులతో ఏర్పాట్ల పర్యవేక్షణను అడిగి తెలుసుకున్న రు ముఖ్యంగా పీస్ కమిటీలో రాజకీయ నాయకులు మాట్లాడుతూ నిమజ్జనం వద్ద విద్యుత్తు లైటులను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ మతం వారైనా ఇతర మతాలను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు. సి ఐ వెంకట్ రెడ్డి. తహసిల్దార్ సంజీవ్ కుమార్ వివిధ శాఖల అధికారులు వివిధ పార్టీల నాయకులు మండల నిర్వాహకులు పాల్గొన్నారు

ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి ఘనంగా నిర్వహించారు



దేవరకొండ సెప్టెంబర్ 9 (మహాప్రభ)
మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్, దేవరకొండలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ భాషా యాస, సంస్కృతి, సాహిత్యానికి విశిష్ట గుర్తింపు తీసుకొచ్చిన ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ, "తెలంగాణ భాష అనేది కేవలం మాట్లాడుకునే యాస మాత్రమే కాదు.. అది తెలంగాణ ప్రజల జీవన విధానానికి, సంస్కృతికి, ఆత్మగౌరవానికి ప్రతీక" అని అన్నారు. ప్రజాకవి కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచారని, తన రచనల ద్వారా సామాన్యుల కష్టాలను, ప్రజల ఆకాంక్షలను, సామాజిక సమస్యలను నిర్భయంగా వ్యక్తీకరించారని ప్రిన్సిపాల్ అన్నారు. "కాళోజి సాహిత్యం మనకు భాషను ప్రేమించడం మాత్రమే కాకుండా, సమాజాన్ని అర్థం చేసుకోవడం, అన్యాయాన్ని ప్రశ్నించడం, మానవీయ విలువలను కాపాడుకోవడం నేర్పుతుంది" అని తెలిపారు. కాళోజి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డ తెలుగు విభాగాధిపతి జి కోటయ్య అకాడమిక్ కోఆర్డినేటర్ సి లింగమయ్య కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి లింగారెడ్డి, తెలుగు అధ్యాపకులు అద్దంకి శ్రీను విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టపల్లిలో దారుణ హత్య..

-వ్యక్తిపై ఇంట్లోనే మూకుమ్మడి దాడి
-తీవ్రంగా కొట్టడంతో మృతి చెందినట్లు ఆరోపణలు..
-అసలు కారణాలపై పోలీసుల దర్యాప్తు





దేవరకద్ర, సెప్టెంబర్ 09, మహాప్రభ :
కౌకుంట్ల మండలం పుట్టపల్లి గ్రామంలో దారుణ హత్య ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన బీచ్‌పల్లి ఉత్తన్న మృతి చెందడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఇంట్లో జరిగిన గొడవ అనంతరం ఉత్తన్నపై కొందరు దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి స్థానికుల కథనం ప్రకారం.. ఉత్తన్న మద్యం సేవించి తరచూ గొడవలకు దిగేవాడని తెలుస్తోంది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన వెల్కమ్మ కుటుంబ సభ్యులతో పాటు మరికొందరితో ఉత్తన్నకు వివాదం జరిగినట్లు సమాచారం. మాటామాటా పెరగడంతో ఇంట్లో ఉన్న వ్యక్తులు ఉత్తన్నపై దాడి చేసి తీవ్రంగా కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఉత్తన్న మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న సీఐ రామకృష్ణ, దేవరకద్ర ఎస్సై భాస్కర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.
హత్యకు అసలు కారణం ఏమిటి?
ఉత్తన్న మద్యం సేవించి తరచూ గొడవలకు దిగేవాడన్న స్థానికుల వాదనకు సంబంధించిన వివాదమే ఈ ఘటనకు దారితీసిందా? లేక దీని వెనుక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణ, పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. హత్య ఘటనతో పుట్టపల్లి గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఘటనలో ఎవరి పాత్ర ఎంతవరకు ఉంది? దాడికి దారితీసిన పరిణామాలేమిటి? అన్న అంశాలపై పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

-కనీస వేతనం రూ.18 వేలకు పెంచాలి..
- పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి





దేవరకద్ర , సెప్టెంబర్ 9: మహాప్రభ
ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని కోరుతూ సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ, తమకు తగిన వేతనం, సామాజిక భద్రతా సౌకర్యాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
ఆశా కార్యకర్తలకు కనీస వేతనం నెలకు రూ.18 వేలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఆశా కార్యకర్తలకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.ప్రభుత్వం ఆశా కార్యకర్తల సేవలను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు పనిభారాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఆశా కార్యకర్తలకు సంబంధం లేని అదనపు పనులు అప్పగించకుండా, వారికి న్యాయమైన పారితోషికం, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు ఆశా కార్యకర్త బుల్ల సారస్వతి తదితరులు అధికారులకు వినతిపత్రం అందజేసి, తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

రామాయంపేట మున్సిపాలిటీ సిబ్బందికి గణేష్ ఉత్సవాలకు ముందస్తు సూచనలు



రామాయంపేట సెప్టెంబర్ 9 మహాప్రభ
ఈరోజు రామాయంపేట మున్సిపాలిటీలో కార్మికులకు ఉదయం సానిటర్ ఆఫీసర్ పనిత కొన్ని సూచనలు చేశారు మరియు డ్రైనేజీ ,రోడ్లపై ఉన్న గుంతలను ,రోడ్ల పైన ఉన్న అడ్డంగా ఉన్న ప్లెక్సీలను అన్ని తొలగించాలని ఎవరికి ప్రమాదాలు కాకుండా జాగ్రత్త లు తీసుకోవాలని కొన్ని సూచనలు చేశారు

నూతన పట్టు వస్త్ర అలంకరణలో పాల్గొని ఆశీర్వదించిన -టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు



దేవరకొండ సెప్టెంబర్ 9 (మహాప్రభ)
నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం వంగూరు గేటు వద్ద ఉన్న వై వి ఫంక్షన్ హాల్ లో బుధవారం గుండ్లపల్లి మండలం తవ్వాపురం గ్రామానికి చెందిన నూనె అరుణశ్రీ – ప్రసాద్ దంపతుల కుమార్తె స్నిగ్ధ మరియు కుమారుడు రిత్విక్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, బహుజన మేధావి, పూలే –అంబేద్కర్ ఆశయసాధకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యేకుల రాజారావు . ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. స్నిగ్ధ, రిత్విక్, ఉన్నత విద్యను అభ్యసించి, సంస్కారంతో , జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, అంజి,మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ చేపూరి మురళి , దేవరకొండ పోలీస్ నిఘా రిపోర్టర్ పులిజాల గోవర్ధన్, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో గణేష్ ఉత్సవాల పీస్ కమిటీ మీటింగ్





రామాయంపేట సెప్టెంబర్ 9 మహాప్రభ
ఈరోజు రామాయంపేట కళ్యాణ శుభ వేదిక నందు గణేష్ ఉత్సవాల సందర్భంగా పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ప్రజలు గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుతంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామాయంపేట ఎమ్మార్వో మేడం, మున్సిపల్ కమిషనర్ గారు, రామాయంపేట సీఐ గారు, రామాయంపేట సర్కిల్ ఎస్సై గార్లు హాజరయ్యారు. వారితో పాటు ఎక్సైజ్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మరియు ఫైర్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అధికారులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండపంలో విద్యుత్ దీపాలను, ఎలక్ట్రిషన్ సంబంధించిన వైర్లను, అగ్నిమాపక కు సంబంధించిన వస్తువులను అలాగే మండపాల వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు మండప నిర్వాహకులకు గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన పలు సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు.

చింతపల్లి మండలంలో డీఈవో ఆకస్మిక తనిఖీలు.



దేవరకొండ డివిజన్. సెప్టెంబర్ 9 (మహాప్రభ)
చింతపల్లి: నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) సుసింధర్ రావు . బుధవారం ఉదయం నుంచిసాయంత్రం వరకుఆకస్మికంగాసందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యాస స్థాయి, బోధనాభ్యాస ప్రక్రియలను పరిశీలించారు.ఆరు పాఠశాలల్లో పరిశీలన డీఈవో జడ్పీహెచ్ఎస్ చింతపల్లి పాఠశాలలను సందర్శించారు. ఆయాపాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న రెమెడియల్ తరగతుల తీరును పరిశీలించారు. విద్యార్థులతో నేరుగాముచ్చటఈ సందర్భంగావిద్యార్థులతో డీఈవో నేరుగా మాట్లాడి వారు చదువుతున్న అంశాలపై అవగాహనను తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలిస్తూ వారి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా ప్రమాణాల పెంపుపై దృష్టివిద్యార్థుల విద్యా ప్రమాణాలనుమెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఈవో సూచించారు. రెమెడియల్ తరగతులను సమర్థవంతంగానిర్వహించి, అభ్యాసంలో వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాలనుపెంపొందించాలనిఆదేశించారు.బోధనాభ్యాసకార్యక్రమాలనుమరింతసమర్థవంతంగానిర్వహించాలనిసూచించారు. డీఈవోతో కలిసి ఎంఈవో పాఠశాలల సందర్శన డీఈవో సుసింధర్ రావుతో పాటు చింతపల్లి మండల విద్యాధికారి (ఎంఈవో) ఎన్. అంజయ్య పాఠశాలల సందర్శనలో పాల్గొన్నారు.

దేవరకద్ర అభివృద్ధికి రూ.73.50 కోట్ల వరం





immediately for taking further necessary action. The works shall be tendered/ grounded only, if the amount now sanctioned is sufficient to complete it in full shape. Any deviation from the above instructions will be dealt with severely. The work shall be taken-up as per the rules in force.

5. The Engineer-in-Chief, Panchayat Raj, shall take necessary action in the matter.

6. This order is issued with the concurrence of Finance (EBS.VIII) Department vide their U.O.No.3941919/396/EBS.VIII/2026, dated 06.07.2026.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

M.DANA KISHORE
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Engineer-in-Chief, Panchayat Raj, Hyderabad.
Copy to:
The Director of Works & Accounts, Telangana State, Hyderabad.
The Finance (EBS.VIII) Department.
The OSD to Hon'ble Dy.CM.
The OSD to Hon'ble Minister (PR&RD, RWS).
SF/SC.

//FORWARDED :: BY ORDER//
SECTION OFFICER

-రహదారులు, వంతెనల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు

-ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ ఉత్తర్వులు

దేవరకద్ర సెప్టెంబర్ 9 మహాప్రభ
దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధి, వంతెనల నిర్మాణంతో పాటు ప్రజల రాకపోకలకు శాశ్వత పరిష్కారం చూపేలా మొత్తం రూ.73.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) ప్రత్యేక చొరవతో ఆయా ప్రాంతాల్లో నెలకొన్న రవాణా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరైనట్లు తెలుస్తోంది.
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతులను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డికి అందజేశారు. జీఓ నంబర్లు 477, 478 ద్వారా ఈ నిధులు మంజూరయ్యాయి.

మంజూరైన నిధులతో చేపట్టనున్న పనులు:
పోతులమడుగు--గోపన్నపల్లి మార్గంలో హెచ్ఎల్‌బీ నిర్మాణానికి రూ.4 కోట్లు.
చిన్నవడ్డెమాన్--ఉంద్యాల మార్గంలో హెచ్ఎల్‌బీ నిర్మాణానికి రూ.3 కోట్లు.
పోల్కంపల్లి ఎస్సీ కాలనీ--కప్పేట మార్గంలో హెచ్ఎల్‌బీ నిర్మాణానికి రూ.3.60 కోట్లు.
ఎన్‌హెచ్--44 నుంచి ఇస్రాంపల్లి, పెద్దమునగాల చెడ్ మీదుగా కౌకుంట్ల వరకు రహదారి అభివృద్ధి, హెచ్ఎల్‌బీ నిర్మాణానికి రూ.35 కోట్లు.
డోకూర్--చౌదర్‌పల్లి మార్గంలో రెండు వంతెనల నిర్మాణానికి రూ.7.20 కోట్లు.
కౌకుంట్ల--రేకులంపల్లి మార్గంలో వంతెన నిర్మాణానికి రూ.1.80 కోట్లు.
ఫరీద్‌పూర్ పీఆర్ రోడ్డు--గోప్యానాయక్ తండా మార్గంలో వంతెన నిర్మాణానికి రూ.3.60 కోట్లు.
తిమ్మాపూర్--జనంపేట మార్గంలో వంతెన నిర్మాణానికి రూ.2.70 కోట్లు.
దేవరకద్ర--ఆత్మకూర్ పీడబ్ల్యూడీ రోడ్డులో కౌకుంట్ల--రాచాల, ఇస్రాంపల్లి వద్ద వంతెన నిర్మాణానికి రూ.5.40 కోట్లు.
మదనాపూర్--ఎన్‌హెచ్--44 మార్గంలో పాలెం, దంతనూర్, రామనంతపూర్ మీదుగా వంతెన నిర్మాణానికి రూ.7.20 కోట్లు.
ఈ నిధులతో నియోజకవర్గంలోని రహదారులు, వంతెనలు, ఇతర మౌలిక వసతులు మరింత బలోపేతం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో రాకపోకలకు అంతరాయం కలిగే ప్రాంతాల్లో వంతెనల నిర్మాణం పూర్తయితే గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. దీంతో రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు సహా ఆయా గ్రామాల ప్రజలకు ప్రయాణ ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయి. నియోజకవర్గ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా అన్నదమ్ములు..

-కార్యకర్తల కష్టాల్లో నేనున్నానంటున్న జీఎంఆర్ సోదరులు





దేవరకద్ర: సెప్టెంబర్ 9 మహాప్రభ దేవరకద్ర
ప్రజా జీవితంలో పదవులు, హోదాల కంటే ప్రజలకు అందుబాటులో ఉండే మనస్తత్వమే నాయకత్వానికి అసలైన కొలమానమని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) సోదరుడు జి. భాస్కర్‌రెడ్డి తన సేవా తీరుతో చాటిచెబుతున్నారని స్థానికులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతుండగా, ఆయన సోదరుడు భాస్కర్‌రెడ్డి తనను నమ్ముకున్న కార్యకర్తలు, అభిమానులకు కష్టసమయంలో అండగా నిలుస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. “ఆపదలో ఉన్నానంటే నేనున్నాను” అనే భరోసా కల్పిస్తూ కార్యకర్తల సమస్యలను తెలుసుకోవడం, వారి కష్టాల్లో తోడుగా నిలవడం ఆయన నైజంగా మారిందని వారు అంటున్నారు. రాజకీయాల్లో హోదా, అధికారం చుట్టూ కాకుండా సాధారణ కార్యకర్తతో సైతం ఆత్మీయంగా మెలగడం భాస్కర్‌రెడ్డి ప్రత్యేకతగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. తనను నమ్ముకున్న వారికి కష్టకాలంలో అండగా నిలవాలనే అన్న జి. మధుసూదన్‌రెడ్డి ఆశయాలను పంచుకుంటూ, ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా భాస్కర్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే సోదరులిద్దరూ తమకు సాధ్యమైన మేరకు కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకు, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలు రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారుతున్నాయి. నాయకుడి వెంట నడిచే కార్యకర్తకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనం అన్న భావనను జీఎంఆర్ సోదరులు ఆచరణలో చూపుతున్నారని పలువురు ప్రశంసిస్తున్నారు. ప్రజా సేవలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ముందుకు సాగుతుండగా, కార్యకర్తల కష్టసుఖాల్లో భాస్కర్‌రెడ్డి అండగా నిలుస్తుండటంతో లిలిఅన్నదమ్ముల అనుబంధం.. కార్యకర్తలకు కొండంత భరోసాగా ఈ ఇద్దరి సేవా తీరును కార్యకర్తలు అభివర్ణిస్తున్నారు.

చేయని తప్పుకు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు

-ఆ రోజే వైసీపీ పతనం ప్రారంభమైంది
-రాష్ట్ర మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి
చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు మూడేళ్ళు పూర్తి
-కొండపిలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపిన మంత్రి



కొండపి,ప్రకాశం సెప్టెంబర్ 9 (మహాప్రభ)
చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు బుధవారం కి మూడేళ్ళు పూర్తయిన సందర్భంగా కొండపిలో కొవ్వొత్తులు వెలిగించి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలుగు ప్రజలందరికీ చీకటి రోజు, నేటికి సరిగ్గా 3 ఏళ్ల క్రితం ఇదే రోజున చేయని తప్పుకు నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబుని అక్రమ అరెస్టు చేశారు. ఆ రోజే వైసీపీ పతనం ప్రారంభమైంది. చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు నిరసనలు తెలిపారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా కడిగిన ముత్యంలా చంద్రబాబు జైలు నుంచి బయటకి వచ్చారు. ఎప్పటికైనా నిజం గెలుస్తుందనేదానికి ఇదే నిదర్శనం. చంద్రబాబు అక్రమ అరెస్ట్ తోనే ప్రజలు వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ఫ్యాన్ రెక్కలు విరిచారని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

ప్రజల గొంతుక కాళోజీ.. తెలంగాణ ఆత్మగౌరవానికి చిరునామా

-దేవరకద్ర మున్సిపాలిటీలో ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు



దేవరకద్ర: సెప్టెంబర్ 9 (మహాప్రభ)
తెలంగాణ ప్రజల జీవన వేదనను అక్షరాల్లో పలికించిన ప్రజాకవి, పద్మ విభూషణ్ డాక్టర్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను దేవరకద్ర మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన ప్రజా చైతన్య స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు హాజరయ్యారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా ఉద్యమాలకు అందించిన సేవలను, తెలంగాణ సమాజంలో చైతన్యం రగిలించేందుకు చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు.“పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది” అంటూ ప్రజల పక్షాన నిలిచిన కాళోజీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, సామాన్యుల గొంతుకగా నిలిచిన కాళోజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాళోజీ రచనలు కేవలం సాహిత్యానికి పరిమితం కాలేదని, అవి సమాజాన్ని మేల్కొలిపిన చైతన్య స్వరాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ప్రజల బాధను తన బాధగా భావించి, సమాజంలోని అసమానతలను ఎండగట్టిన కాళోజీ ఆలోచనా విధానం నేటికీ ప్రజాస్వామ్యానికి మార్గదర్శకమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొని కాళోజీకి ఘనంగా నివాళులర్పించారు.

బిజినెస్

ఫుడ్ డెలివరీ రంగంలోకి ఫ్లిప్‌కార్ట్!

'ఈట్ ఇన్' పేరుతో కొత్త సేవలు.. జొమాటో, స్విగ్గీలకు పోటీ



బెంగళూరు: ప్రముఖ ఆన్‌లైన్ వాణిజ్య సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఆహార పంపిణీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. వాల్‌మార్ట్ మద్దతుతో 'ఈట్ ఇన్' పేరుతో కొత్త సేవలను ప్రారంభించనుంది. ప్రస్తుతం బెంగళూరులో ఈ సేవలపై అంతర్గతంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆహార పంపిణీ రంగంలో ప్రముఖ సంస్థలుగా ఉన్న జొమాటో, స్విగ్గీలకు పోటీగా ఫ్లిప్‌కార్ట్ ఈ సేవలను తీసుకురానుంది. తక్కువ కమీషన్లు, మెరుగైన సేవలు, వినియోగదారులకు అందుబాటులో ఉండే ధరలతో మార్కెట్‌లో తనదైన గుర్తింపు తెచ్చుకోవాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

ఓఎన్‌డీసీ ద్వారా సేవలు

ఫ్లిప్‌కార్ట్ 'ఈట్ ఇన్' సేవలను ఓఎన్‌డీసీ నెట్‌వర్క్ ద్వారా అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. తక్కువ కమీషన్ల కారణంగా రెస్టారెంట్లను ఎక్కువగా ఆకర్షించడంతో పాటు, ఆ ప్రయోజనాన్ని వినియోగదారులకు కూడా అందించాలని సంస్థ యోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం బెంగళూరులో జరుగుతున్న పరీక్షల్లో ఆహార ఆర్డర్ల స్వీకరణ, రెస్టారెంట్లతో అనుసంధానం, పంపిణీ వ్యవస్థ, వినియోగదారుల అనుభవం వంటి అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పరీక్షలు విజయవంతంగా పూర్తయిన అనంతరం ఈ సేవలను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఫ్లిప్‌కార్ట్ ప్రవేశంతో దేశీయ ఆహార పంపిణీ రంగంలో పోటీ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా తక్కువ కమీషన్లు, ఆకర్షణీయమైన ధరలు, మెరుగైన సేవల ద్వారా వినియోగదారులను తమవైపు తిప్పుకోవాలని సంస్థ ప్రయత్నిస్తోంది.

తగ్గిన బంగారం ధరలు

-వెండి ధరలోనూ స్వల్ప తగ్గుదల



హైదరాబాద్,
బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు బుధవారం స్వల్పంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, కొనుగోళ్లలో వచ్చిన మార్పుల ప్రభావంతో పసిడి ధరల్లో కొంత తగ్గుదల నమోదైంది. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి స్వల్ప ఊరట లభించింది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.950 తగ్గి రూ.1,41,450కు చేరింది. అదే సమయంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములకు రూ.1,040 తగ్గి రూ.1,54,310గా నమోదైంది. వరుసగా మారుతున్న మార్కెట్ పరిస్థితుల నేపథ్యంలో పసిడి ధరల్లో రోజువారీగా స్వల్ప హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటున్నాయి. ఇక వెండి ధర కూడా కొంత తగ్గింది. కిలో వెండిపై రూ.100 తగ్గడంతో రూ.2,54,900 వద్ద కొనసాగుతోంది. బంగారం ధరతో పోలిస్తే వెండి ధరలో తగ్గుదల స్వల్పంగానే ఉన్నప్పటికీ, మార్కెట్‌లో ధరల మార్పు నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోనూ బులియన్ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఇదే ధరలు కొనసాగనున్నాయి. అయితే ఆభరణాల కొనుగోలు సమయంలో బంగారం ధరకు అదనంగా మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ, ఇతర పన్నులు వర్తించే అవకాశం ఉంటుంది. అందువల్ల ఆభరణాల తుది ధర బులియన్ మార్కెట్‌లో ప్రకటించిన ధర కంటే కొంత ఎక్కువగా ఉండవచ్చు. పసిడి ధరలు అంతర్జాతీయ మార్కెట్ కదలికలు, డాలర్‌తో రూపాయి మారకం విలువ, దేశీయ డిమాండ్, పెట్టుబడిదారుల ఆసక్తి వంటి పలు అంశాలపై ఆధారపడి రోజువారీగా మారుతుంటాయి. దీంతో రానున్న రోజుల్లో ధరలు ఏ దిశగా కదులుతాయన్నది మార్కెట్ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది.

భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

చమురు ధరలు 100 డాలర్లు దాటడంతో ప్రతికూల ప్రభావం



ముంబై,
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం భారీ నష్టాలతో ముగిశాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటడం మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. దీనికి తోడు ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు భారీగా పతనమయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 813.35 పాయింట్లు నష్టపోయి 74,764.23 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 203.60 పాయింట్లు కోల్పోయి 23,431.50 వద్ద స్థిరపడింది. ముఖ్యంగా హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా వంటి ఐటీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. మరోవైపు అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఇక విదేశీ మారక మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.11గా నమోదైంది. పశ్చిమాసియా పరిణామాలు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ మార్కెట్ల కదలికలు రానున్న రోజుల్లో దేశీయ మార్కెట్‌పై ప్రభావం చూపే అవకాశముంది.

స్పోర్ట్స్

కెప్టెన్‌కు కనీసం చెప్పకుండానే ఏడుగురిపై వేటు

పాక్ మేనేజ్‌మెంట్‌పై బాబర్ ఆజమ్ బాంబ్
తనకు సమాచారమే లేదన్న పాకిస్థాన్ కెప్టెన్



ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో వరస ఓటములతో కుదేలైన పాకిస్థాన్ క్రికెట్‌లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సిరీస్ మధ్యలోనే ఏకంగా ఏడుగురు ఆటగాళ్లను జట్టు నుంచి తొలగించి ఇంటికి పంపడంతో పాటు కోచింగ్ సిబ్బందిలోనూ మార్పులు చేసింది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరగబోయే ఆఖరి టెస్టుకు ముందు విలేకరుల సమావేశంలో మాట్లాడిన కెప్టెన్ బాబర్ ఆజమ్ , ఈ నిర్ణయం తనను కూడా ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పాడు. బోర్డు తీసుకున్న నిర్ణయం గురించి తనకు ముందస్తు సమాచారం లేదని బాబర్ సంచలన విషయాలు బయటపెట్టాడు. కెప్టెన్‌ను సంప్రదించకుండానే వేటు జట్టును పునర్వ్యవస్థీకరించే క్రమంలో పీసీబీ తీసుకున్న చర్యలపై బాబర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. "ఈ నిర్ణయం నాకు కూడా సర్‌ప్రైజ్‌లానే అనిపించింది. పీసీబీ ప్రకటన చేసిన తర్వాతే నాకు కూడా విషయం తెలిసింది. నన్ను ఈ విషయంలో ఎవరూ సంప్రదించలేదు. బోర్డే ఈ నిర్ణయం తీసుకుంది కాబట్టి, ఎందుకు ఇలా చేయాల్సి వచ్చిందో వారే బాగా వివరించగలరు" అని బాబర్ పేర్కొన్నాడు. కాగా, సీనియర్ వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్, ఇమామ్-ఉల్-హక్, సల్మాన్ అలీ అఘా, ఆమిర్ జమాల్, ఖుర్రమ్ షెహజాద్, అలీ ఉస్మాన్, అవైస్ జఫార్‌లను పీసీబీ జట్టు నుంచి తొలగించిన సంగతి తెలిసిందే.

మరోవైపు ఈ తీవ్ర ఉత్కంఠ పరిణామాలు జరుగుతున్న సమయంలో బాబర్ ఆజమ్ అనారోగ్యం పాలయ్యాడు. గత కొన్ని రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న అతడు ప్రాక్టీస్ సెషన్లకు దూరమయ్యాడు. అయితే ఎడ్జ్‌బాస్టన్ టెస్టుకు ముందే తాను పూర్తి ఫిట్‌నెస్ సాధించానని బాబర్ ధృవీకరించాడు. "నేను ఇప్పుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాను. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో జట్టుకు సారథ్యం వహించడానికి సిద్ధంగా ఉన్నా" అని స్పష్టం చేశాడు.ఇంగ్లాండ్ చేతిలో ఇప్పటికే వరుసగా రెండు టెస్టుల్లో దారుణ పరాజయం పాలైన పాకిస్థాన్, ఆఖరి టెస్టులో ఎలాగైనా గెలిచి క్లీన్ స్వీప్ నుంచి తప్పించుకోవాలని పట్టుదలతో ఉంది. బోర్డు తీసుకున్న ఆకస్మిక నిర్ణయాలు, కొత్తగా మారిన స్క్వాడ్, కోచింగ్ మేనేజ్‌మెంట్‌లో అనిశ్చితి నడుమ మూడో టెస్టులో విజయం సాధించడం బాబర్ సేనకు అతిపెద్ద సవాలుగా మారింది. బుధవారం మూడో టెస్టు ప్రారంభం కానుంది.

తిలక్ వర్మ 99 ఔట్.. ఈస్ట్ జోన్‌కు భారీ ఆధిక్యం



చెన్నై:
దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో దక్షిణ మండలిపై తూర్పు మండలం భారీ ఆధిక్యం సాధించింది. నాలుగో రోజు ఆటలో దక్షిణ మండలం తొలి ఇన్నింగ్స్‌లో 336 పరుగులకు ఆలౌటైంది. ఆ జట్టు కెప్టెన్ తిలక్ వర్మ తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. 99 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటై నిరాశకు గురయ్యాడు. తిలక్ వర్మ ఒంటరి పోరాటం చేసినప్పటికీ, మిగతా బ్యాటర్లు ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. దీంతో దక్షిణ మండలం చివరి నాలుగు వికెట్లను కేవలం 18 పరుగుల వ్యవధిలోనే కోల్పోయింది. ఫలితంగా తూర్పు మండలానికి తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 372 పరుగుల ఆధిక్యం లభించింది. అంతకుముందు తూర్పు మండలం తన తొలి ఇన్నింగ్స్‌లో భారీగా 708 పరుగులు చేసింది. దక్షిణ మండలం బ్యాటర్లలో తిలక్ వర్మ 99 పరుగులతో అత్యధిక స్కోరు సాధించాడు. అయితే ఒక్క పరుగు తేడాతో శతకాన్ని కోల్పోయాడు. తూర్పు మండలం బౌలర్లలో ముకేశ్ కుమార్ మూడు వికెట్లు పడగొట్టగా, షమీ, ఖురేషి, మోహన్ చెరో రెండు వికెట్లు తీశారు. మిగతా వికెట్లు ఇతర బౌలర్లకు దక్కాయి. ప్రస్తుతం భోజన విరామం కావడంతో తదుపరి దశలో దక్షిణ మండలం అనుసరణకు దిగుతుందా? లేక తూర్పు మండలం మరోసారి బ్యాటింగ్‌కు వస్తుందా? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. 372 పరుగుల భారీ ఆధిక్యంతో తూర్పు మండలం మ్యాచ్‌పై పట్టు బిగించింది.

భారత్, ఆఫ్ఘనిస్తాన్ సిరీస్‌కు వైభవ్



భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు సెప్టెంబర్ 13వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనున్నాయి. శ్రేయస్ అయ్యర్ భారత జట్టుకు సారథ్యం వహించనుండగా.. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సిరీస్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాడు. ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరగనున్నాయి. టీమిండియాలో పలు కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. సంజూ శాంసన్, జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా.. జింబాబ్వే పర్యటనలో ఉన్న రింకూ సింగ్‌ను ఈ మ్యాచ్‌ల నుంచి తొలగించారు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తి ఫిట్‌నెస్ సాధించగా.. జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డిల సెలెక్షన్ వారి ఫిట్‌నెస్ ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు ఇబ్రహీం జద్రాన్ నాయకత్వం వహిస్తున్నారు. ఇండియాలో ఈ టీ20 సిరీస్ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లో ప్రత్యక్షప్రసారం కానుంది. అలాగే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో చూడాలనుకునే అభిమానులు ఫ్యాన్‌కోడ్ యాప్, వెబ్‌సైట్ ద్వారా లైవ్ స్ట్రీమింగ్ ను వీక్షించవచ్చు. ఈ మూడు మ్యాచ్‌లు సాయంత్రం 7:00 గంటలకు ప్రారంభమవుతాయి. భారత క్రికెట్ అభిమానులు ఈ సిరీస్‌లో ఉత్కంఠభరితమైన పోటీలను ఆశించవచ్చు. వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు .

టీమిండియా జట్టు : శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, నితీష్ కుమార్ రెడ్డిలి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా .

ఆఫ్ఘనిస్థాన్ జట్టు: ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), నూర్ రెహ్మాన్ (వికెట్ కీపర్), సెడిఖుల్లా అటల్, దర్విష్ రసూలీ, అజ్మతుల్లా ఉమర్‌జాయ్, గుల్బాదిన్ నాయబ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, నంగియలై ఖరోటి, నూర్ అహ్మద్, ముజీబుర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫరూకీ, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, నవీన్-ఉల్-హక్

భారత్- ఆఫ్ఘనిస్తాన్ టీ20 సిరీస్ పూర్తి షెడ్యూల్ మొదటి టీ20 - సెప్టెంబర్ 13, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ) రెండో టీ20 - సెప్టెంబర్ 15, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ) మూడో టీ20ఐ - సెప్టెంబర్ 17, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ)

స్టన్నింగ్‌గా 'సీన్' టైటిల్ టీజర్



ఇటీవలే విశ్వనాథ్ అండ్ సన్స్ సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య. ఈ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో ప్రాజెక్ట్ రాబతీఅఫ్ 47. 'ఆవేశం' లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాకు 'సీన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు వార్తలు హల్ చల్ చేసిన విషయం తెలిసిందే. అయితే అభిమానుల్లో నెలకొన్న క్యూరియాసిటీకి చెక్ పెట్టారు మేకర్స్.ఈ చిత్రానికి ముందుగా వార్తలు వచ్చినట్టుగా సీన్ టైటిల్‌ను ఫైనల్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ టైటిల్ టీజర్ కూడా రిలీజ్ చేశారు. షార్ట్ అండ్ టీ షర్ట్‌లో నయా మేకోవర్‌లో కనిపిస్తూ స్టైలిష్ ఎంట్రీ ఇచ్చిఅదరగొట్టేస్తున్నాడు సూర్య. పోలీసాఫీసర్ భుజంపై చేయి వేసి జైలులో ఖైదీల మధ్య నుంచి నడుచుకుంటూ రావడం చూడొచ్చు. మొత్తానికి ఈ సారి సూర్యలోని నయా యాంగిల్‌నుచూపించబోతున్నట్టు టైటిల్ టీజర్ చెప్పకనే చెబుతోంది. ఈ మూవీలో సూర్యకు జోడీగా నజ్రియా నజీమ్ హీరోయిన్‌గా నటిస్తుండగా, 'ప్రేమలు' ఫేమ్ మలయాళ యువ నటుడు నస్లెన్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. విభిన్నమైన యాక్షన్-కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ మలయాళ సంగీత దర్శకుడు సుశిన్ శ్యామ్ పనిచేస్తున్నాడు. ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా నవంబర్ 6, 2026న ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

'రణబాలి' టీజర్‌తో విజయ్ దేవరకొండ మాస్ కంబ్యాక్..

- ఊహించని విజువల్స్‌తో దుమ్మురేపిన టీజర్!



టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా, నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'రణబాలి' పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'టాక్సీ డ్రైవర్', 'శ్యామ్ సింగ రాయ్' వంటి విభిన్నమైన కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన అప్డేట్స్ ఆసక్తిని పెంచగా.. తాజాగా విడుదలైన టీజర్ మాత్రం అంచనాలను మరింతగా పెంచేసింది. 'రణబాలి' టీజర్‌ను గమనిస్తే.. చరిత్ర పుటల్లో పెద్దగా ప్రస్తావ-నకు రాని ఓ స్వాతంత్ర్య సమరయోధుడి జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఈ కథను రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బ్రిటిష్ పాలన సమయంలో భారతీయులు ఎదుర్కొన్న అణచివేత, బాధలు, పోరాటాలను దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ చాలా హార్డ్ హిట్టింగ్‌గా చూపించినట్లు టీజర్‌తో అర్థమవుతోంది.సాధారణంగా స్వాతంత్ర్య పోరాటం నేపథ్యంలో వచ్చే సినిమాలకు భిన్నంగా.. ఇందులో కథను మరింత రా అండ్ ఇంటెన్స్‌గా ప్రజెంట్ చేసినట్లు కనిపిస్తోంది. టీజర్‌లో కనిపించే వాతావరణం, పాత్రల డిజైన్, భారీ సెట్స్, యాక్షన్ బ్లాక్స్ సినిమాను మరో స్థాయిలో నిలబెట్టేలా ఉన్నాయి. టీజర్‌లో విలన్ పాత్రను కూడా అత్యంత క్రూరంగా, పవర్‌ఫుల్‌గా చూపించినట్లు కనిపిస్తోంది. హీరోకు ఎదురుగా నిలిచే ప్రధాన ప్రతినాయకుడిని సాలిడ్‌గా ఎస్టాబ్లిష్ చేస్తూ.. ఆ తర్వాత విజయ్ దేవరకొండ పాత్రను ఎలివేట్ చేసిన విధానం టీజర్‌లో హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా విజయ్ ఎంట్రీ నుంచి వచ్చే సన్నివేశాలు అభిమానులకు ఫుల్ మీల్స్ అందించేలా ఉన్నాయి. డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ సీన్స్‌లో ఇప్పటివరకు చూడని కొత్త షేడ్స్‌లో విజయ్ కనిపించాడు. విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే ఇది మరో డిఫరెంట్ పాత్రగా నిలిచే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. టీజర్‌లో ఆయన లుక్, నడక, చూపులు, డైలాగ్ చెప్పే విధానం చూస్తే.. నటుడిగా విజయ్ తనను తాను మరోసారి కొత్తగా ప్రజెంట్ చేయడానికి ప్రయత్నించినట్లు అనిపిస్తోంది. ముఖ్యంగా పాత్రలోకి పూర్తిగా లీనమైన తీరు ఆకట్టుకుంటోంది. కొన్ని సన్నివేశాల్లో విజయ్ దేవరకొండ అనే స్టార్ కనిపించకుండా.. కేవలం 'రణబాలి' అనే పాత్ర మాత్రమే కనిపించేలా పెర్ఫార్మెన్స్ ఇచ్చినట్లు టీజర్ సూచిస్తోంది. ఈ సినిమాపై విజయ్ అభిమానుల్లో మరింత ఆసక్తి పెరగడానికి ఇదే ప్రధాన కారణంగా మారింది. 'రణబాలి' టీజర్‌లో మరో ప్రధాన ఆకర్షణ సినిమా విజువల్స్. బ్రిటిష్ కాలం నాటి వాతావరణాన్ని తెరపైకి తీసుకురావడానికి భారీ సెట్స్‌తో పాటు సినిమాటిక్ ఫ్రేమింగ్‌ను ఉపయోగించినట్లు కనిపిస్తోంది. కెమెరా వర్క్ కూడా టీజర్‌కు మరింత బలాన్ని ఇచ్చింది. యాక్షన్ సన్నివేశాలు, యుద్ధ వాతావరణం, పాత్రల ఎమోషన్స్‌ను కెమెరాలో క్యాప్చర్ చేసిన విధానం సినిమాపై అంచనాలను పెంచుతోంది. పెద్ద స్క్రీన్‌పై ఈ విజువల్స్ మరింత అద్భుతంగా ఉండే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టీజర్‌లో వినిపించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా సినిమాకు ఉన్న ఇంటెన్సిటీని మరింత పెంచేలా ఉంది. యాక్షన్, ఎమోషన్, దేశభక్తి అంశాలకు తగ్గట్టుగా సంగీతాన్ని డిజైన్ చేసినట్లు అనిపిస్తోంది. టీజర్‌ను చూస్తున్నంతసేపు ప్రేక్షకుడిని కథలోకి లాగేసేలా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ పనిచేసింది. కొంతకాలంగా సరైన కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ దేవరకొండకు 'రణబాలి' ఒక కీలకమైన సినిమా. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి రాహుల్ సంకృత్యాన్ లాంటి విభిన్నమైన కథలను తెరకెక్కించే దర్శకుడు ఉండటంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

ముంబైకి శ్రీలీల షిఫ్ట్..!

బాలీవుడ్ మూవీలపైనే ధ్యాస?



దక్షిణాది చిత్రసీమలో తన డ్యాన్స్, గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రీలీల ప్రస్తుతం బాలీవుడ్‌పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు హైదరాబాద్‌లో ఉంటూ వరుస టాలీవుడ్ సినిమాల్లో నటించిన ఈ బ్యూటీ.. ఇక ముంబైకి శాశ్వతంగా షిఫ్ట్ అయ్యేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఫిలింనగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్‌లో వరుస అవకాశాలు వస్తుండటంతో ముంబైలో సొంత ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కోసం శ్రీలీల వెతుకుతున్నట్లు సమాచారం. ఇప్పటికే యువ హీరో కార్తీక్ ఆర్యన్‌తో పాటు పలువురు బాలీవుడ్ కథానాయకుల సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్న ఆమె.. దక్షిణాది నుంచి బాలీవుడ్‌లో తన మార్క్ చూపించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ముంబైకి షిఫ్ట్ అయితే టాలీవుడ్‌కు శ్రీలీల దూరమవుతారా? అనే చర్చ కూడా మొదలైంది. హైదరాబాద్ నుంచి బాలీవుడ్‌ను బ్యాలెన్స్ చేస్తూ ముందుకు సాగితే రెండు పరిశ్రమల్లోనూ అవకాశాలను కొనసాగించవచ్చని అభిమానులు, సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రస్తుతం శ్రీలీల ముంబై షిఫ్ట్ వార్త ఎంతవరకు నిజమవుతుందో చూడాలి.

అందంతో ఆకట్టుకున్న ఆషికా

-సర్దార్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆషికా రంగనాథ్..

- బ్లాక్ అండ్ వైట్ శారీలో అదిరిపోయే లుక్

కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ నటించిన 'సర్దార్ 2' తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. చిత్ర బృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్న ఈ వేడుక అభిమానుల్లో సందడి నింపింది. ఈ కార్యక్రమంలో హీరోయిన్ ఆషికా రంగనాథ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆషికా రంగనాథ్ ఎంతో స్టైలిష్‌గా కనిపించారు. బ్లాక్ అండ్ వైట్ స్ట్రిప్స్‌తో కూడిన చీరలో ఈవెంట్‌కు హాజరైన ఆమె.. సంప్రదాయ, ఆధునిక శైలుల కలయికగా కనిపించారు. చీరకు తగ్గట్టుగా బ్లాక్ కలర్ డిజైనర్ బ్లౌజ్‌ను ధరించారు. బ్లౌజ్‌పై ఉన్న నెట్ డిజైన్, ప్రత్యేకమైన నెక్ లైన్ ఆమె లుక్‌కు మరింత ఆకర్షణను తీసుకొచ్చాయి లూజ్‌గా వదిలిన హెయిర్, సింపుల్ మేకప్‌తో ఆషికా తన అందాన్ని మరింత హైలైట్ చేశారు. పొడవాటి ఇయర్ రింగ్స్ ఆమె లుక్‌కు అదనపు ఆకర్షణగా నిలిచాయి. ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా ఎలిగెంట్‌గా కనిపిస్తూ ఫోటోగ్రాఫర్లకు పోజులిచ్చారు. ముఖ్యంగా చీర కొంగును స్టైలిష్‌గా క్యారీ చేస్తూ, చేతులు జోడించి చిరునవ్వుతో ఆమె ఇచ్చిన పోజులు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకకు హాజరైన అభిమానులు ఆషికాను చూసి సందడి చేశారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.



నేడు ప్రేక్షకుల ముందుకు రానున్న 'మండాడి'



సుహాస్, సూరి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'మండాడి' నేడు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఎ్రరెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ బ్యానర్‌పై మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంపై ఇప్పటికే సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మహిమా నంబియార్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ కీలక పాత్రలు పోషించారు. తెలుగు రాష్ట్రాల్లో మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్పి ఈ సినిమాను అత్యంత భారీ ఎత్తున విడుదల చేస్తోంది. తాజాగా ఈ చిత్ర సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకి యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేసింది. మూవీ చూసిన సెన్సార్ టీం సభ్యులు అద్భుతంగా వచ్చిందని అభినందించారు. ముఖ్యంగా ఇందులో వచ్చే బోట్ సీక్వెన్సెస్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయని, థియేటర్లలో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టడం ఖాయమని కొనియాడారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, మైండ్ బ్లోయింగ్ ట్రైలర్ సినిమాపై హైప్‌ను రెట్టింపు చేశాయి. మ్యూజిక్ సెన్సేషన్ జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఎస్.ఆర్. కథిర్ విజువల్స్ ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో గ్రాండ్‌గా, విజువల్ ఫీస్ట్‌లా మలిచాయి.పీటర్ హెయిన్, దిలీప్ సుబ్బురాయన్, మహేష్ మాథ్యూ కంపోజ్ చేసిన యాక్షన్ సీక్వెన్సులు మాస్, యాక్షన్ ప్రియులను థ్రిల్ చేయనున్నాయి. స్టార్ డైరెక్టర్ వెట్రిమారన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించడం ఈ ప్రాజెక్ట్‌కి బలాన్ని చేకూర్చింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ అవుతున్న ఈ చిత్రానికి అడ్వాన్స్ బుకింగ్స్ అద్భుతంగా జరుగుతున్నాయి. బుక్ మై షోలో ప్రతి గంటకూ వేలాది టికెట్లు అమ్ముడవుతుండటం సినిమాపై ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. సుహాస్, సూరి ఇద్దరి కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించే చిత్రంగా నిలవబోతోంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com